నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
ఆదివారం 23 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# భూ అక్రమార్కులను వదలొద్దు





## చట్టానికి ఎవరూ అతీతులు కారు

## రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

## రెవెన్యూ అధికారుల సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా ఆదేశం

## ఎన్.అగ్రహారంలో పేదల ఇళ్ల స్థలాల లేఅవుట్ పరిశీలన

ఒంగోలు, మేజర్‌న్యూస్: భూ అక్రమాలపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా తేల్చిచెప్పారు. చట్టానికి ఎవరూ అతీతం కాదని స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలక్రిష్ణ, డిఆర్వో బి.చినఓబులేసులతో కలిసి రెవెన్యూ అధికారులతో ప్రకాశం భవనంలోని గ్రీవెన్సు హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శ్రీ సర్వే, ఆర్‌వోఎస్ కేసులు, రెవెన్యూ సదస్సులు, గ్రీవెన్సు కార్యక్రమాలలో వచ్చిన రెవెన్యూ సంబంధిత అర్జీలను పరిష్కరిస్తున్న తీరుపై అరా తీశారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయా విషయాలను జాయింట్ కలెక్టరుకు వివరించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ ఎన్నికలు, ప్రకృతి విపత్తుల సమయాలలో రెవెన్యూ సిబ్బంది చిత్తశుద్ధి, అంకితభావం, సమర్ధవంతంగా పనిచేస్తారనే గుర్తింపు ఉందన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంలో కూడా అదేవిధంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేసారు. రెవెన్యూ శాఖ ప్రతిష్ట కోల్పోయేలా ఎవరైనా ప్రవర్తిస్తే సహించబోనన్నారు. ముఖ్యంగా గ్రీవెన్సు కార్యక్రమాలలో వస్తున్న అర్జీలలో 60 శాతం వరకూ రెవెన్యూ సంబంధిత సమస్యలనే ప్రజలు ప్రస్తావిస్తున్నారన్నారు. పరిష్కరించదగిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో అందుబాటులో ఉన్న 120 డ్రోన్‌ల ద్వారా రీసర్వే, జాయింట్ ఎల్‌పిఎంల పరిష్కారాన్ని వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలు లక్ష్మిప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రిజిస్ట్రేషన్ శాఖ డిఐజీ పుష్పలత, జిల్లా రిజిస్ట్రార్ ఏ.బాలాంజనేయులు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాష, హౌసింగ్

మిగతా 8లో

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

## వేసవిలో ఇబ్బందులు లేకుండా ప్రజలకు మంచినీరు అందించాలి

## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్: కొండపి నియోజక వర్గంలో అన్ని గ్రామాలకు ఇబ్బంది లేకుండా మంచి నీరు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. శనివారం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ గ్రామీణ నీటి సరఫరా అధికా రులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న వేసవిలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా మంచినీరు అందించాలన్నారు. అందుకు తగిన ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో ఎంత నీరు అవసరం ఉంది, నీటి సరఫరాకు ఏమైనా సమస్యలున్నాయా అని సంబంధిత విషయాలను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.







## ఆలపాటి గెలుపు కోసం విస్తృత ప్రచారం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్య ప్రసాద్, ఆదేశాలతో అనగాని శివప్రసాద్ ప్రోత్సాహంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం చెరుకుపల్లి టౌన్ లో రెండోరోజు టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఓటు కలిగిన ప్రతి ఒకరి ఇంటికి వెళ్లి ఒకటో నెంబర్ పై ఓటు వేసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల డిస్టిబూటర్ కమిటీ అధ్యక్షులు ఎం ఆర్ కే మూర్తి, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, విస్సం శెట్టి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరరావు, పెద్దపల్లి లీలా కృష్ణ, దూల రాజేష్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు: సిఐ శ్రీరామ్‌ప్రసాద్



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: గ్రామాలలో నాటు సారా తయారు చేసిన, అమ్మిన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని నగరం ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ మార్తూరి శ్రీరామ్ ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ ,బాపట్ల వారి ఆదేశాలు మేరకు చెరుకుపల్లి మండలంలో నాటు సారా అమ్మకాల గురించి వచ్చిన సమాచారం మేరకు ఎక్సైజ్ సీఐ, సిబ్బందితో కలిసి మండలంలోని గూడవల్లి గ్రామ పరిసర ప్రాంతాలలో గస్తి తిరుగుతుండగా బస్ స్టాప్ దగ్గర ఒక వ్యక్తి ప్లాస్టిక్ క్యాను పట్టుకుని అనుమానాస్పదముగా కనిపించడం జరిగింది. అతని విచారించగా తన దగ్గర ఉన్న 10 లీటర్ల పరిమాణం కలిగిన ప్లాస్టిక్ క్యాను ను పరిశిలించగా అందులో 5 లీటర్ల నాటుసారాయి ఉంది. వెంటనే అతని అరెస్ట్ చేసి అతని వద్ద ఉన్న క్యాను ను స్వాదినపరచుకున్నారు. ఈ దాడులలో కానిస్టేబుల్ కె.శ్రీనివాసరెడ్డి, కె. మధుసూదన్ రావు , కె. వెంకట రమణ, స్టేషన్ డ్రైవర్ పాల్గొన్నారు.

## ప్రతి గృహం నుంచి చెత్త సేకరణ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి గృహం నుంచి చెత్త సేక రించాలని మండల పరిషత్ విస్తారణాధికారి ఐనంపూడి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండలం, బాపట్లలో కమీషనర్ ఆదేశాలతో 22,23 తేదీలలో ఇంటింటి నుంచి చెత్త సేకరణ ప్రత్యేక డ్రైవ్ ను పంచాయతీ అధికారులు చేపట్టారు.పంచాయతీ పారిశుధ్ధ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను స్వీకరిస్తున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ చెత్త నుంచి సంపదను సృష్టించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామన్నారు. గృహాల నుంచి స్వీకరించిన చెత్తను ఆయా గ్రామాలలో సంపద సృష్టి కేంద్రంకు తరలించి తడి పొడి చెత్తగా వేరు చేసి దాని ద్వారా ఎరువును తయారుచేసి సంపదను సృష్టించాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీత ,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని గెలిపించాలి



నగరం, మేజర్‌న్యూస్ : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎన్డీఏ కూటమి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య అన్నారు. రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలంటూ శనివారం మండల పరిధిలోని అద్దంకివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను ఆయన కలసి మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటికి వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

# ప్లాస్టిక్ కవర్ల వినియోగం విడనాడండి: డీఈవో



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వీడి వాటి స్థానంలో గుడ్డ సంచులు ఉపయోగించాలని దానివలన జీవకోటిని కాపాడిన వారవతారని అన్నారు బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎస్ పురుషోత్తం. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, మహిళా సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వద్ద నండి, పర్యావరణాన్ని కాపాడండి అనే నినాదంతో ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ర్యాలీని బాపట్ల పట్టణంలో సరస్వతీ మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం, జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వీడి వాటి స్థానంలో గుడ్డ సంచులు ఉపయోగించాలని దానివలన జీవకోటిని కాపాడిన వారవుతారన్నారు. మనం గమనించినట్లయితే మన జీవితాన్ని ప్లాస్టిక్ ఎలా ఆక్రమించిందంటే కూరగాయలు, పూలు, పళ్ళు, ఉప్పు, పప్పులు, పెరుగు, పాలు, బట్టలు, మందులు అన్ని ప్లాస్టిక్ లో వస్తున్నాయి చుట్టూ ఒక సారి పరికించి చూడండి మన ఇల్లు, వాకిలి ఇంటి ముందు రోడ్డు మీద చెత్త, పారని మురుగు కాలువ అంతా ప్లాస్టిక్ మయం. ఇది మనకు తేలికగా కనిపిస్తున్న ఆక్రమణ, కనిపించని ఆక్రమణ చాలా ఉంది. అందువలన ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను ఉపయోగించి ప్లాస్టిక్ సంచులను (అనగా కవర్లను) ఉపయోగించవద్దని పిలుపునిచ్చినారు.

# భారత తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం వర్ధంతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భారతదేశంలోని ముస్లిం లందరూ పాకిస్తాన్‌కు వెళ్లిపోయినా నేను భారతదేశంలోనే ఉండిపోతాను. భారతీయునిగా ఉండటం నాకు ఎంతో గర్వకారణం అని ప్రకటించుకున్న అబ్దుల్ కలాం ఆజాద్ నిజమైన జాతీయతావాది, లౌకికవాది అని ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ తెలియజేశారు. బాపట్ల జమేదారు పేటలోనీ సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన అబుల్ కలాం ఆజాద్ 67వ వర్ధంతి సభకు డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. భారత దేశ విభజనను వ్యతిరేకించిన గొప్ప దేశభక్తుడు ఆజాద్ అని కొనియాడారు. సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ ఆజాద్ అల్ హిలాల్, అల్ బలాగ్, పైగామ్ వంటి పత్రికలను స్థాపించారన్నారు .ఇండియా విన్స్ ఫ్రీడమ్, తర్జుమానుల్ ఖురాన్ ,గుబార్-ఎ-ఖాతిర్ వంటి గ్రంథాలు రచించారని అన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ ఆజాద్ 35 సంవత్సరాల పిన్న వయసులోనే జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకోబడటం వారి అద్భుత ప్రజ్ఞా పాటవాలకు నిదర్శనమని కొనియాడారు. ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్ర మూర్తి, తదితరులు ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# సతీష్ పిలుపుతో క్షమాపణలు చెప్పిన ఏలూరు కమిషనర్



బాపట్ల, మేజర్‌న్యూస్: రజక జాతిని కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన బాపట్ల పూర్వ కమిషనర్ ప్రస్తుత ఏలూరు మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రజక సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి చేజర్ల సతీష్ డిమాండ్ చేశారు శుక్రవారం ఏలూరు సచివాలయ సిబ్బందితో రివ్యూ మీటింగ్ లో వారి కింద స్థాయి సిబ్బందిని మందలించే తరుణంలో రజకులు కించపరిచే విధంగా మాట్లాడాటం జరిగింది ఇది సమంజసం కాదని దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా రజక సంఘాలన్నీ కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయని కమిషనర్ రజక జాతికి క్షమాపణ చెప్పాలని లేని తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కూడా సిద్ధమని చేజర్ల సతీష్ తెలిపారు. స్పందించిన భాను ప్రతాప్ ఉద్దేశపూర్వకంగా వారిని కించపరచలేదని పనిభారానికి లోనై తొందరపడి మాట్లాడిన మాటలు వాస్తవమేనని దానికి బహిరంగ క్షమాపణ కోరుతున్నానని పత్రిక ముఖంగా తెలియజేశారు.

# నిజాంపట్నంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడే కొద్ది నాయకుల, కార్యకర్తలలో మరింత ఉత్సాహం పెరిగి ఎన్నికల ప్రచారాన్ని గ్రామాలలో దూకుడు పెంచారు. దీనిలో భాగంగా రాష్ట్రరెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరుడు మేరకు నిజాంపట్నం లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ ఆధ్వర్యంలో టిడిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. సందర్భంగా బిఆర్కె మాట్లాడుతూ గుంటూరు, కృష్ణ జిల్లాల పట్టభద్రుల ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మీమొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం నిజాంపట్నం ఎస్సీ, బీసీ, రెసిడెన్స్ గురుకుల పాఠశాలలు మరియు నిజాంపట్నంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులను కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ఓటు వేస్తే యువతకు విద్య,ఉద్యోగాలు మెండుగా అవకాశాలు వస్తాయని వారికి వివరించారు. కార్యక్రమంలో బోటు అసోసియేషన్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ నరసింహమూర్తి నాయుడు, ముస్లిం మైనార్టీ నాయకులు ఖాదర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, అబ్బాస్ ఖాన్ భాష మస్తాన్, జనసేన నాయ కులు మండల ప్రధాన కార్యదర్శి కొండెపు ఓం ప్రకాష్, దొంతి బోయిన రాంబాబు, శివాంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో 443వ రక్తదానం



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో 443వ రక్తదానం శనివారం జరిగింది. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న నర్రావారి పాలెం నివాసి పూసపాటి శివపార్వతి (48) కి వైద్యులు అత్యవసరంగా 'ఒ' పాజిటివ్ రక్తం ఎక్కించ వలసినదని చెప్పగా, రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు బంగ్లా రోడ్డులోని ఫోటో స్టూడియో యజమాని పెండ్యాల ఆనందరావు (47)ని ప్రోత్సహించి రక్త దానం చేయించారు. ఇది చుండూరి మురళీ సుధాకరరావు ప్రోత్సహించి, రోటరీ ద్వారా చేయించిన 443 వ రక్తదానం. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు , ఏ జి పి యర్రమోతు రమేష్ బాబు, సందిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు. చుండూరి మురళీ సుధాకరరావుని, రక్త దాత ఆనందరావుని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అభినందించారు.

## అంగన్వాడీలకు మెడిటేషన్‌పై శిక్షణ



కొల్లూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడి కార్యకర్తలకు 120 రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణలో భాగంగా మెడిటేషన్ పై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సూపర్వైజర్లు ఫజరున్నిసా, విజయలక్ష్మిలు తెలిపారు. శనివారం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రసాద్, నిర్మల వారిచే అంగన్వాడీ కార్యకర్తలకు యోగా ద్వారా కలిగే ప్రయోగాల గురించి వివరించారు.

## నాలుగవరోజుకు జ్ఞానజ్యోతి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు పుట్టినరోజు వేడుకలు చేయడం ద్వారా బడి మానివేయకుండా నివారించవచ్చని ఐసీడీస్ సూపర్వైజర్ నాగమల్లేశ్వరి అన్నారు. మేదాభివృధికి కృత్యాలు, కథ చెప్పడం ద్వారా సంభాషణ ,సామా జిక భావోద్వే గాభివృది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గుడారం కయ్య, రాజేష్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భాషలపట్ల అవగాహనకే భాషోత్సవాలు



నగరం, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు భాషలపట్ల అవగాహన పెంపొందించేందుకు మండల పరిధిలోని పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీషు, హిందీ, తెలుగు భాషల్లో భాషోత్సవాలు నిర్వహించారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంగ్లీషులో మాటల కూర్పు, ఎస్సే రైటింగ్, హిందీలో ప్రభంద్‌లిఖనా, చిత్ర లేఖన్, తెలుగులో పద్య పఠనం, వ్యాసరచన, చిత్రలేఖనాలపై విద్యార్థులకు పోటీ నిర్వహించి, విజేతలకు బహుమతులందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు కె. బదరీనారాయణ, ఉపాధ్యాయులు ఆర్. అనురాధ, రాజ్యలక్ష్మి, సుదర్శన్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్రాలు లేని ఆటోలు సీజ్



కొల్లూరు, మేజర్‌న్యూస్: పత్రాలు లేకుండా రోడ్లపై తిరుగు తున్న ఐదు ఆటోలను శనివారం సీజ్ చేసినట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పి.అంకమ్మ రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. వేమూరులో రెండు, కొల్లూరులో మూడు ఆటోలు పత్రాలు లేకుండా నడుపుతున్నారని, వాటిని సీజ్ చేశామన్నారు.

# అంగన్వాడీలు పిపి-1, పిపి-2 పాఠశాలలుగా మార్పు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : అంగన్వాడీ కేంద్రాలను నూతన విద్యా విధానం ప్రకారం ఇకనుండి పిపి -1, పిపి -2 పాఠశాలలుగా మార్పు చెందడం జరుగుతుందని సమగ్ర శిక్ష అకాడమిక్ కోఆర్డినేటర్ రమేష్ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న నాలుగవ రోజు శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి 2 పద్మావతి అధ్యక్షతన జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ 120 రోజులు జ్ఞాన జ్యోతి శిక్షణలో మేధో అభివృద్ధి, సృజనాత్మక అభివృద్ధి సామాజిక భాగస్వామ్య కృత్యాలు,



కోర్సు డైరెక్టర్ మండల విద్యాశాఖ అధికారి జి.తులసి కుమారి ఆధ్వర్యంలో జరుగుచున్నాయి. ఈ కార్యక్రమాన్ని జిల్లా సమగ్ర శిక్షణ కార్యాలయ అకడమిక్ మానిటరింగ్ అధికారి రమేష్ సందర్శించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ 6 రోజులు శిక్షణ తీసుకోవడం మీకు ఎంతో ఉపయోగకరమని అలాగే వారికి సర్టిఫికెట్ కూడా వస్తుందని, తర్వాత అంగన్వాడి కేంద్రాలు పిపి-1, పిపి-2 పాఠశాలలుగా కొనసాగుతాయని దానిలో అంగన్వాడి వర్కర్స్ టీచర్స్ గా ఉంటారని తెలియజేయడం జరిగినది. జిల్లాలో ఏ కార్యక్రమం జరపాల్సి వచ్చిన కొత్తపట్నం నందు చాలా చక్కగా కార్యక్రమాలు జరుపుతారని ప్రశంసించడం జరిగింది. అంగన్వాడి వర్కర్స్ చేసినటువంటి యాక్టివిటీస్ ను చూసి అభినందించడం జరిగింది. పద్మావతి ఎంఈఓ -2, జడ్పీ హెచ్ఎస్, ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీదేవి, ఐ.సి.డి. యస్ సూపర్వైజర్ అనురాధ, డిఆర్పిలు కృష్ణ ప్రసాద్, కె. కిషోర్ కుమార్, శారద, అంగన్వాడి వర్కర్స్, సిఆర్‌పిలు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో 67 మంది అంగన్వాడి వర్కర్స్ హాజరైయ్యారు.

# కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ, ఎస్టీ బాధితులకు రిలీఫ్ ఉద్యోగాలివ్వాలి

## – డిఆర్ఓ ఓబులేసుతో దళిత నేత నీలం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎస్సీ ఎస్టీ కేసుల్లో శిక్ష పడిన కేసుల్లో తీర్పు కాపీలను తెప్పించి బాధితులకు రిలీఫ్, ఉద్యోగాలు ఇప్పించాలని ప్రకాశం జిల్లా డిఆర్ఓ ఓబులేసుని శనివారం దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లోని డిఆర్వో ఛాంబర్‌లో సోమవారం ఎస్సీ ఎస్టీ కోర్టు తీర్పు వెలువరించిన బూరగా రత్నబాబు హత్య కేసులో రిలీఫ్, ఉద్యోగం తల్లి ఎస్ దేమ్మ చెల్లి సునీతకి ఇవ్వాలన్నారు. 2015 సంవత్సరంలో మార్టూరు పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైమ్ నెంబర్ 76 /15 బూరగా రత్నబాబు హత్య కేసులో అప్పటి జీవో ప్రకారం 5 లక్షల 62,500 మాత్రమే రిలీఫ్ మంజూరు చేశారు. అప్పుడు ఎస్సీ ఎస్టీ హత్య కేసులో కూడా 75 శాతం మాత్రమే రిలీఫ్ మంజూరు చేసేవారు అన్నారు. మిగిలిన 25 శాతం కోర్టు ముద్దాయిలకు శిక్ష విధిస్తేనే కలెక్టర్ 25 శాతం రిలీజ్ మంజూరు చేసే వారు అన్నారు. పదేళ్ల నుండి ఎస్సీ ఎస్టీ కేసుల్లో శిక్షలు పడిన జడ్జ్మెంట్ కాపీలు కలెక్టరేట్‌కు రావట్లేదన్నారు. తాను రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి ఎస్సీ ఎస్టీ కోర్టుక పంపించిన ఎస్సీ ఎస్టీ కోర్టు నుండి జడ్జిమెంట్ కాపీలు రాలేదన్నారు. ఇటీవల కాలంలో ఎస్సీ ఎస్సీ ఎస్టీ కోర్టులో చాలా కేసులు పడ్డాయి అన్నారు. స్పందించిన డిఆర్ఓ ఓబులేసు ఎస్సీ ఎస్టీ కోర్టు నుండి జడ్జిమెంట్ కాపీలు తెప్పించాలని మెజిస్టేరియల్ సెక్షన్ సూపర్డెంట్‌ను ఆదేశించారు. డిఆర్వోను కలిసిన వారిలో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, శ్రీహరి తదితరులు ఉన్నారు.

# త్వరగా షేడ్ నెట్స్‌ను ఏర్పాటు చేసుకోవాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాకు ఇచ్చిన టార్గెట్‌ను త్వరగా పూర్తి చేయాలని, లబ్ధిదారులు త్వరగా షేడ్ నెట్స్‌ను ఏర్పాటు చేయాలని డిఆర్‌డిఏ పిడి నారాయణ సూచించారు. శనివారం ఒంగోలులోని టీటీడీసీ కార్యాలయంలో డి.ఆర్.డి.ఏ-వెలుగు ఆధ్వర్యంలో 'వ్యవసాయ అనుబంధ-జీవనోపాదుల విభాగం"వారు 'షేడ్ నెట్స్' కొరకు ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు డైరెక్టర్ టి. నారాయణ మాట్లాడుతూ జిల్లాలోని 38 మండలాలో ఈ పంటలు షేడ్ నెట్‌లో ఏ కాలంలో పండించుటకు అనుకూలమొ రిపోర్టు తయారు చేయాలన్నారు. షేడ్ నెట్స్‌కు, షేడ్ నెట్‌లో వేసే పంటకు ఇన్సూరెన్స్ వుండాలని ఖేతి ఫౌడేషన్ వారికి సూచించారు. జిల్లాకు ఇచ్చిన టార్గెట్‌ను త్వరిత గతిలో పూర్తి చేసి జిల్లాలో షేడ్ నెట్స్‌ను ఏర్పాటు చేయాలని, వారికి అవసర మైన లోన్‌ను, వివిధ రకాలైన నీరు, భూ సార పరీక్షలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన వన శాఖ అధికారి తేజ రైతులకు షేడ్ నెట్ ఉపయోగాలు గురించి, సబ్సిడీ గురించి తెలియజేశారు. జిల్లాలో షేడ్ నెట్స్ ఏర్పాటు చేయడానికి జిల్లా ఉద్యాన వన అధికా గోపి రైతులకు అన్నీ విధాలా సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఈ అవగాన సదస్సులో డిపిఎం, ఏపిసిఎన్‌ఎఫ్ సుభాషిణి, ఉద్యాన వన శాఖ అధికారి తేజ, ఖేతి టీం వై. ప్రశాంత్, సి.హెచ్. గణేశ్, డిపిఎం- పి. డేవిడ్, బాంక్ లింకేజ్ - డిపిఎం కుమారి పి.సనిత, ఏ.పి.యంలు జె. నారాయణ, ఆనంద కుమారి, టి. ఆశీ లతా, జిల్లాలోని ఏ.పి.యం.లు ఎఫ్‌పివో సిబ్బంది పాల్గొన్నారు.

# నాగభైరవ సాహిత్య పురస్కారానికి అంకమ్మరావు, చంద్ర మోహన్‌లు ఎంపిక





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రముఖ సాహితీవేత్త, జాతీయ కవి, కవిరత్న కీ.శే డా. నాగభైరవ కోటేశ్వరరావు పేరిట ప్రతి సంవత్సరం ఇచ్చే సాహిత్య ప్రతిభా పురస్కారానికి ఒంగోలు కు సంబంధించిన కళా మిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మ రావును (2024), రెడ్డి బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శెట్లెం చంద్ర మోహన్ (2025)లను ఎంపిక చేసినట్లు నాగభైరవ సాహిత్య పురస్కార కమిటీ చైర్మన్ సరస్వతీపుత్ర, కళారత్న డా.భూసురపల్లి వెంకటేశ్వర్లు నుండి తమకు వర్తమానం అందిందని పురస్కార గ్రహీ తలు అంకమ్మరావు, చంద్ర మోహన్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పురస్కారం ఈనెల 27వ తేదీన గుంటూరు బృందావన గార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి వారి దేవాల యం ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదిక మీద జరిగే డా.నాగ భైరవ కోటేశ్వరరావు సాహిత్య పురస్కార సభలో అతిథులుగా పాల్గొనే ప్రముఖ వైద్యులు, న్యాయవాది, రచయిత డా.జక్కంపూడి సీతారామారావు, శాంతా కళాశాల అధినేత పెంట్యాల శ్రీమన్నారాయణ, ప్రముఖ సాహితీవేత్త డా.నాగభైరవ ఆదినారాయణ, దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య,నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ, ప్రముఖ రచయిత మోదుగుల రవికృష్ణ, ప్రజా గాయకుడు నూకతోటి శరత్ బాబు మరియు వారి కుటుంబ సభ్యులు సమక్షంలో పురస్కారాలతోపాటు నగదు బహుమతిని కూడా ప్రదానం చేస్తారని వారు తెలిపారు.

# జాతీయ స్థాయి 'యంగ్ ఇండియా కే బోల్' ఢిల్లీ పోటీలకు పాలపర్తి విజేష్ రాజ్ ఎంపిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్‌లో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న 'యంగ్ ఇండియా కే బోల్ సీజన్ -5' రాష్ట్ర స్థాయి డిబేట్ కాంపిటీషన్లో రన్నర్‌గా సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్ గెలుపొందారు. ఈ సందర్భంగా రూ 7,500 నగదు బహుమతి, సర్టిఫికెట్ గెలుపొందారు. ఈ సందర్భంగా పాలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ సమస్య నిర్మూలించాలి, యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వాడకం తగ్గించాలి అని, భారత రాజ్యాంగం సక్రమంగా అమలు చేయాలి అని అన్నారు. వచ్చే నెలలో ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో పాలపర్తి విజేష్ రాజ్ పాల్గొంటారు. ఈ బహుమతిని పానెల్ సభ్యులుగా రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జి పీవీ బాల కోటేశ్వరరావు, ఏపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ మస్తాన్ వలీ సీనియర్ జర్నలిస్టు షేక్ బాబు, యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రటరీ మమత నాగి రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు, యంగ్ ఇండియా కే బోల్ ఐవైసి అబ్జర్వర్ నికితా రావు, యంగ్ ఇండియా కే బోల్ రాష్ట్ర ఇన్చార్జి రాజ్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు.

# జాతకం పేరుతో సిద్దినపాలెంలో మోసగాళ్లు

## అమాయకులు వద్ద రూ.63,500లు లూటీ

## మోసగాలను పట్టుకొని బాధితులకు నగదు తిరిగి ఇప్పించిన ఎస్సై సంపత్ కుమార్

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని సిద్ధన్నపాలెం గ్రామానికి చెందిన సోమేపల్లి హేమలత, అదే గ్రామానికి చెందిన మమ్ము ముక్కంటి అను వారి వద్దకు పల్నాడు జిల్లా బెల్లంకొండ గ్రామానికి సంబంధించిన ఇద్దరు కషాయం వస్త్రాలు ధరించిన వ్యక్తులు జాతకాలు చెబుతాము మరియు వారి ఇంట్లో ఉన్న చీడపీడలను తొలగిస్తామని, సంతానం కలుగాని వారికి సంతానం కలిగేలా పూజలు చేస్తామని మాయమాటలు చెప్పి నమ్మించి మోసపూరితముగా సోమవారం ఉదయం వారిద్దరి వద్దనుంచి రూ.65,300లు నగదు తీసుకుని వెళ్లిపోగా, మంగళవారం సోమేపల్లి హేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్సై ఎల్.సంపత్ కుమార్ 24 గంటలలోనే మోసాగాళ్లను ఇద్దర్ని పట్టుకొని వారివద్ద నుండి రూ.60వేల నగదును స్వాధీన పరచుకొని, బాధితులకు అప్పగించి వారిపై కేసు నమోదు చేయడమైందని తెలియజేశారు.

# మలబార్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్ : నరసరావుపేటలో మలబార్ ఎగ్జిబిషన్‌ను దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. మల బార్ గోల్డ్, డైమండ్ షాప్‌ను నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబుతో కలసి డాక్టర్ లక్ష్మి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ లక్ష్మి, ఎమెల్యే అరవింద బాబు ను షాప్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు.



# గరుడవాహనంపై స్వామివార్ల గ్రామోత్సవం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు రెండవరోజు శుక్రవారం రాత్రి శ్రీదేవిభూదేవి సమేత మహావిష్ణువు శ్రీనారాయణస్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించిన గరుడవాహనంపై గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఉభయదాతలు వింజం హరిబాబు, జానకి కుమార్తె అశ్విని అదేవిధంగా కోమరోలు వాస్తవ్యులు తుమ్మలపెంట వెంకటరమణయ్య, శివకుమారి కుమారుడు లక్ష్మీనారాయణ, హేమలత దంపతులు ప్రత్యేక పూజలుచేసి అనంతరం ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉభయదాతలను దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహాబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.



అనంతరం గ్రామోత్సవం మేళతాళాలు బాణసంచా పేలుళ్ళమధ్య నిర్వహించారు. అదేవిధంగా మూడవ రోజు శనివారం ఉదయం ఉభయదాతలు దేవస్థానం అర్చకులు యం.ప్రసాదుశర్మ ఆధ్వర్యంలో వేదపండితులు గణపతిపూజ, విశేష హోమపూజలు నిర్వహించి లఘుపూర్ణాహుతి నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉభయదాతలు, దేవస్థానం సిబ్బంది, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# గోవాడ బాలకోటయ్య శివరాత్రికి ముస్తాబు

చెరుకుపల్లి, (అమృతలూరు,) మేజర్‌న్యూస్: హర హర మహాదేవ అంటూ పెద్ద సంఖ్యలో భక్తులు శివ క్షేత్రాల వైపు వెళ్లి శివయ్యను దర్శించుకునే రోజు మహాశివరాత్రి! ఇంకా నాలుగు రోజులు మాత్రమే ఉంది. మహాశివరాత్రి రోజున జరిగే తిరుణాళ్ల లో ప్రాముఖ్యత కలిగిన దేవస్థానం గోవాడ బాల కోటేశ్వర స్వామి దేవాలయం ఒకటి.1904 సంవత్సరంలో నిర్మించిన శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయం విశిష్ట దేవాలయంగా ప్రసిద్ధి చెందింది. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు కొర్కెలు తీర్చే స్వామిగా పేరుగాంచారు. గత 120 సంవత్సరాల నుండి స్వామివారికి దేవస్థానం వారి తరఫున ప్రభ కట్టే ఆనవాయితీ వస్తుంది. మహాశివరాత్రి రోజున స్వామివారిని దర్శించుకుంటే కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. అందుకే భక్తులు వారి వారి ఆర్థిక స్థితిని బట్టి ప్రభలు కట్టుకొని ఎద్దుల బళ్ళు, ట్రాక్టర్లు పై భక్తులు శివరాత్రి రోజున వచ్చి స్వామివారిని దర్శించుకొని ముక్కులు తీర్చుకుంటూరు.

**భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు- ఈవో అశోక్ కుమార్**

మహాశివరాత్రి తిరుణాళ్ల కువచ్చే భక్తులకు ఎటువంటి





అసౌకర్యం కలగకుండా చూస్తామని ఈవో అశోక్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ అముతులూరు మండలం గోవాడ గ్రామం లో వేంచేయున్న శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరుణాళ్ల మహోత్సవం ఈనెల 26వ తేదీన అంగరంగ వైభవంగా జరుపుటకు అంతా సిద్ధం చేశామని ఆయన తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా దర్శనం కోసం క్యూ లైన్లు, విశ్రాంతి కోసం చలవ పందిళ్లు, దాహం తీర్చేందుకు మంచినీళ్లు, ద్వారా ప్రాంతాల నుండి వచ్చేందుకు వీలుగా ప్రత్యేక బస్సులు, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన అన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసి అభివృద్ధికి అండగా ఉండండి: ఎంపి

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థికి ఓటు వేసి అభివృద్ధి, సంక్షేమంతో దూసుకుపోతున్న ప్రభుత్వానికి అండగా ఉందాం అని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తేనేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. మాజీ మంత్రివర్యులు, కూటమి ప్రభుత్వం బలపరిచిన ఉమ్మడి గుంటూరు-కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం శనివారం చెరుకుపల్లి పంచాయతీ కస్తూరి వారి పేటలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటో నెంబర్ పై వేసి గెలిపించాలని వారిని ఎంపీ కృష్ణ ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, నీటి



సంఘాల డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు ఎం ఆర్ కె మూర్తి, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, విస్సం శెట్టి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, ఈ ఊరి దుర్గాప్రసాద్, సొంటి సుబ్బయ్య, వాక శివరామకృష్ణ, సాయి, పి మోహన్ జనసేన, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఓటు వేసి గెలిపించాలి: ఎమ్మెల్యే

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: అమర్తలూరు గ్రామము లోని హైస్కూల్ వద్ద గోడౌన్ నందు ఈరోజు అమర్తలూరు మండలం లోని గ్రాడ్యుయేట్ ఓటర్లు తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిలుగా మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ సమయం చాలా తక్కువ గా ఉంది,గ్రామాలలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు. మైగ్రెంట్ ఓటర్లు కు ఫోన్ చేసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారికి ఈ నెల 27 కు వచ్చి ఓటు వేసే విధంగా ఉండాలని తెలపలన్నారు. ఈ




నెల 27 న జరుగు ఎన్నికల లో ఆలపాటి రాజా గారి వరుస సంఖ్య 1 ఎదురు గా 1 వ ప్రాధాన్యత ఓటు వేయాల్సినది గా కోరారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం,జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు, అమర్తలూరు మండల గ్రాడ్యుయేట్‌లు పాల్గొన్నారు.

## దేవాలయాన్ని సందర్శించిన ఏపి హైకోర్టు రిజిస్టర్ ఐ.వి.రంగస్వామి

బాపట్ల, మేజర్‌న్యూస్: 1460 సంవత్సరాలు పైబడిన బాపట్ల భావనారాయణ స్వామి పుణ్యక్షేత్రమును శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రోటోకాల్ రిజిస్టర్ ఐ వి.రంగస్వామి సందర్శించారు. ఆలయ ప్రధాన అర్చకులు సాదరంగా స్వాగతించి ఐ.వి రంగస్వామి దంపతులకు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి ఆశీస్సు



లు ఎల్లవేళలా వారి కుటుంబ సభ్యులకు ఉండాలని వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ పురాణ విశిష్టత తెలియజేశారు.

# సమస్యల పరిష్కారం కోసమే ప్రజావేదిక

## ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యం అని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు.శనివారం ప్రజా వేదిక కార్యక్రమాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల వచ్చిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల చేత సత్వరమే వాటిని పరిష్కరిస్తానని అన్నారు. నియోజకవర్గంలో ఇళ్లస్థలాల సమస్య అధికంగా ఉందని అర్హులైన లబ్ధిదారులు అందరికీ తెలుగుదేశం పార్టీ నిస్పక్షపాతంగా త్వరలోనే అధికారూలందరిని సమన్వయ పరచి ఇళ్ల స్థలాలు పంపిణీకు కార్యచరణ రూపొందిస్తామని అన్నారు.అదే విధంగా రేషన్ కార్డులు,పిన్షన్ లుకు సంబందించిన ప్రతి ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం



విడుదల చేసిన వెంటనే అర్హులకు ఆయా పథకాలు అందేలా చర్యలు చేపడతాం అన్నారు.ఈ నేపథ్యంలో పలువురు స్థలాల ఆక్రమణ పై, పొలాల ఆన్ లైన సమస్యలపై, పలు సమస్యలపై అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను, సీనియర్ నాయకులు నాదెండ్ల కోటేశ్వరరావు, ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ బాబు,ప్రజా వేదిక నాయకుల గుమ్మడి ఏసురత్నం, కోటి దాసు, జనసేన పార్టీ నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావును గెలిపించాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టభద్రులందరికి నిత్యం అందుబాటులో ఉండే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్.లక్ష్మణరావుకి విశాలమద్దతు ఇవ్వాలని ప్రజాసంఘాలు ప్రచారంలో రైతుసంఘం నాయకులు పి.నరసింహారావు పిలుపునిచ్చారు. రేపల్లె పట్టణం,మండలంలో ప్రచారంలో పాల్గొన్న అనంతరం సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పి. నరసింహారావు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల్లో వివిధ ప్రజాసమస్యలు మీద నిరంతరం ఉద్యమాల్లో ఉంటూ ఎమ్మెల్సీగా జిల్లా పరిషత్ సమావేశాల్లో రైతాంగ సమస్యలు,వ్యవసాయ సమస్యల మీద నిరంతరం అధికారులతో మాట్లాడటం వ్యవసాయ సమస్యలపై ప్రత్యేకంగా చర్చించేలాగా కెఎస్.లక్ష్మణరావు విశేష కృషి చేస్తున్నారని తెలిపారు.శాసనమండలిలో ఉద్యోగ, ఉపాధ్యాయ,నిరుద్యోగ,పెన్షనర్స్,వ్యవసాయ కూలీలు,రైతాంగం సమస్యలపై పిడిఎఫ్ చేస్తున్నా కృషిని పట్టభద్రులందరూ గమనించాల ని,ఉపాధ్యాయులు, పట్టభద్రులకు కేటాయించిన స్థానాల్లో రాజకీయపార్టీలు చోరబడటం ద్వారా ప్రజలహక్కులు హరించబడతా




యని తెలిపారు. ఈ నేపథ్యంలో లక్ష్మణరావు గెలుపు అంటే పట్టభద్రులు అందరు గెలుపుని ప్రజలా గొంతుకను శాసనమండలిలో వినిపించాలంటే లక్ష్మణరావు గెలుపు ఆవసరమని అన్నారు.27వ తేదీ జరుగుతున్న శాసనమండలి పోలింగ్ లో కెఎస్.లక్ష్మణ రావు కి ఒకటో ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో రేపల్లె పట్టణం,మండలంలో పలువురు ప్రముఖులు విద్యాసంస్థ తదితర ప్రవేట్ సంస్థల్లో వ్యక్తులుని కలిసి ఓటు అభ్యర్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్, ప్రజా సంఘాల నాయకులు బి ఎల్ కె ప్రసాద్,కే.సాయి ప్రసాద్,డి.అగస్టీన్, కే.రమేష్, కె.ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు

# ఇంకుడు గుంతలు నిర్మించండి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: భూగర్భ జలాల పెరుగుదలకు అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. భూగర్భ జలాల పెరుగుదలపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహిం చారు.జలవనరులను సంరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. వర్షపునీ టిని ఒడిసిపట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ భవనాలపై కురిసే వర్షపు నీరు నేరుగా భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ప్రజా ప్రయోజనం కొరకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రతి అంగ న్వాడి కేంద్రం వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాలపై ఆయన ఆరా తీశారు. 261



ఇంకుడు గుంతలు నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యంగా ఇచ్చిందని, అందులో 112 పూర్తకాగ, 129 నిర్మాణంలో ఉన్నాయన్నారు. మిగిలిన 18 ఇంకుడు గుంతల నిర్మాణాలకు భూసేకరణ చేపడుతున్నామని కలెక్టర్ కు ఎస్ ఈ పంచాయతీరాజ్ వివరించారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, పంచాయతీరాజ్ ఇంచార్జి ఎస్ఈ జి రతన్ బాబు, ఆర్.డబ్ల్యూ.ఎస్ డీ.ఈ మాధవి, ఏపీ సీపీడీసీఎల్ డి.ఈ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వచన కవిత్వ సంచికలో అద్దంకి వ్యక్తులకు స్థానం

అద్దంకి, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ స్థాయిలో అమెరికా లోని కాలిఫోర్నియా రాష్ట్రానికి చెందిన "వీక్షణం" (సాహితీ గవాక్షం) ఆధ్వర్యంలో ప్రచురించిన ప్రత్యేక సంచికలో అద్దంకి కి చెందిన ఇద్దరు సాహితీ వేత్తల





వచన కవిత్వాలు ప్రచురితమయ్యా యి.150 వ సాహితీ సమావేశం సందర్భంగా ఓ ప్రత్యేక వచన కవిత్వ సంచిక నిమిత్తం దేశ, విదేశాల్లో ఉన్న 150 మంది తెలుగు కవుల నుండి 150 కవితల్ని ఎంపిక చేయడం జరిగింది. అందులో అద్దంకి కి చెందిన చందలూరి నారాయణ రావు వ్రాసిన "చెట్టు కళేబరం" ఆర్.వి.రాఘవరావు వ్రాసిన " ప్రస్థానం " కవితలు ఎంపిక కావడం జరిగిందనీ సంస్థ నిర్వాహకులు డా. కే.గీత మాధవి, గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. బాపట్ల జిల్లా సాహితీ స్రవంతి అధ్యక్షులుగా పనిచేస్తున్న చంద లూరి నారాయణరావు అద్దంకి మండలం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇంగ్లీష్ టీచరుగా పనిచేస్తూ గతంలో మనం కాసేపు మాట్లాడుకుందాం, మనిషి గుర్తుల్ని బతికించుకుందాం. అనే కవితా సంపుటిలతో గుర్తింపు పొందారు. ఇప్పటి వరకు వీరు వ్రాసిన 1200 పైగా కవితలు పలు పత్రికల్లో అచ్చుకావడం విశేషం. ఈ కవితలు పలుసార్లు రేడియో లో ప్రసారం కావడం జరిగింది. వీరు వ్రాసిన కవితలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల ప్రముఖ సాహితీ విమర్శకులు అన్నమనేని వెంకట్రావు, డా.వలివేటి సుబ్బారావు, డి.వి.యం.సత్యనారాయణ, గాడేపల్లి దివాకర్ దత్తు, ఇలపావులూరి శేషతల్పసాయి, మిట్టా కామేశ్వరశర్మ, బాలు, లక్కరాజు శ్రీనివాసరావు, అభినందనలు తెలిపారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సీఎం సహాయనిధి: ఎమ్మెల్యే



కందుకూరు, మేజర్‌న్యూస్: వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న అభాగ్యుల జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతున్నాయని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు అనగా శనివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడిగిన వెంటనే అపన్న హస్తం అందేలా చర్యలు తీసుకుంటున్నారని, ఆర్థిక స్తోమత లేని అనేక మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మొత్తం 13 మంది కలిపి 899564 రూపాయలను లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమ అనారోగ్యానికి సంబంధించి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు కందుకూరు మండలం పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, నాదెళ్ల వెంకట రమణయ్య, మచ్చు శ్రీను ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు.



## కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి

### వాగ్దేవి జూనియర్ కళాశాల 13వ వార్షికోత్సవంలో డా. గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్క విద్యార్థి తమ లక్ష్యంను ఎంచుకొని దానిని సాధించటానికి కృషి, పట్టుదలతో చదివి తాను ఎంచుకున్న గమ్యానికి చేరుకోవాలని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. నరసరావుపేటలోని వాగ్దేవి జూనియర్ కాలేజి 13వ వార్షికోత్సవ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రశాంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి కలలు కని వాటిని సాకారం చేసుకునేందుకు కష్ట పడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ రాయల శ్రీనివాసరావు, రాయల కృష్ణారావు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మిని కాలేజీ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో వాగ్దేవి జూనియర్ కాలేజి యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిర్మూలనకు ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గాన్ని నిరుద్యోగ రహిత ప్రాంతంగా మార్చేందుకు ఎంప్లాయ్ మెంట్ రిజిస్ట్రేషన్ సెల్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్ ను అమరావతి గ్రౌండ్స్‌లో శనివారం విడుదల చేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ 10వ తరగతి నుంచి పిజి వరకు చదివిన వారు ఇక్కడ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడిపి అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, హనుమంతునిపాడు, పి.సి.పల్లి మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, వేమూరి రామయ్య, టీడీపి నాయకులు యారవ శ్రీనివాసులు, చీకటి సుబ్బయ్య, రిజ్వాన్ ఉన్నారు.

## శ్రీచైతన్యలో తల్లితండ్రులకు సత్కారం



కందుకూరు, మేజర్ న్యూస్: కందుకూరులో ని శ్రీ చైతన్య హైస్కూలు లో శనివారం ఫ్యామిలి గ్లోరి కార్య క్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు తమ తల్లితండ్రులను సత్క రించి వారి పై తమకున్న ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సురేష్, అకడమిక్ డీన్ జి.బ్రహ్మయ్య, సి-బ్యాచ్ ఇన్చార్జ్ శివయ్య ఫ్యామిలి గ్లోరి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అనిల్ కుమార్ , కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు,ఏఓ సురేష్ నాయిడు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు : ఈఓ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారుల సూచనలతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు.శనివారం దేవస్థానం ఆవరణలో వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ, పామూరు సిఐ యం.భీమానాయక్, ఇతర అధికారుల తో కలిసి మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఇఓ మాట్లాడుతూ మహాశివ రాత్రి సందర్భంగా భక్తులకు దర్శన ఏర్పాట్లు క్యూలైన్లు, తాగునీటి వసతి, భోజనవసతి, పార్కింగ్ సదుపాయం, విద్యుత్తు ఇతర అన్నిఏర్పాట్లను శాసనసభ్యులు ఉగ్రనరసింహారెడ్డి, దేవాదాయ అధికారులు, పోలీసు అధికారుల సూచనలు సలహాలు మేరకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ముఖ్యంగా దర్శన సమయంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కోలాహలంగా నిర్వహించే గండదీపోత్సవంకు దేవస్థానం ఆవరణలో ఇబ్బందులు లేకుండా విస్తరించామని మహాశివరాత్రి విజయవంతం చేయడానికి ప్రతిఒక్కరూ సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా పామూరు సిఐ భీమానాయక్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు లేకుండా దేవస్థానం వారికి పోలీసువారికి సహకరించాలని పోలీసుల నియమనిబంధనలు పాటించాలని ఆధ్యాత్మిక వాతావరణంలో మహాశివరాత్రి పండుగను వైభవంగా జరుపుకోవాలని అన్నారు.కనిగిరి ఆర్టీసీ డిపోమేనేజర్ మాట్లాడుతూ మహాశివరాత్రికి కనిగిరి డిపోనుండి 25 ప్రత్యేక బస్సులు నారాయణస్వామి, భైరవకోనకు వేస్తున్నట్లు అవసరమైన పక్షంలో మరికొన్ని బస్సులు వేస్తామని భక్తులు ప్రయాణికులు ఆర్టీసీవారికి సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఇఓ నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, పామూరు సిఐ భీమానాయక్, కనిగిరి డిపోమేనేజర్ యండి షయానాబేగం ,స్థానిక యస్ఐ ఆర్.సుమన్, డాక్టర్ రాజేష్, విద్యుత్తు యల్ఐ కరుణాకర్, కె.వెంకటరావు, పోలీసు సిబ్బంది, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి

### కరస్పాండెంట్ రామాల వెంకటరామిరెడ్డి

### శ్రీ సూర్య స్కూల్లో అట్టహాసంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

### సినీ పాటలకు స్టెప్పులతో అదరగొట్టిన విద్యార్థినీ, విద్యార్థులు







ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని అన్నవరప్పాడు 2వ లైన్‌లోని శ్రీ సూర్యవిద్యానికేతన్ పాఠశాలలో శనివారం 10వ తరగతి విద్యార్థులు వీడ్కోలు వేడుకలు ఘనంగా జరగాయి. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ రామాల వెంకటరామిరెడ్డి, శ్రీమతి విజయలక్ష్మిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈవేడుకలకు కారకులైన 9వ తరగతి విద్యార్థులకు అభినందనలు టెలిపారు. 1వ తరగతి విద్యార్థిని శాన్వి క్లాసికల్ డ్యాన్స్‌తో అలరించింది.

ఈ సందర్భంగా కరస్పాండెంట్ మట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు సమయాన్ని సరైన రీతిలో ఉపయోగించుకుని మంచి మార్కులు సాధించాలని అభిలషించారు. తల్లిదండ్రులు, విద్యా ర్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదించారు. ప్రిన్సిపాల్ బి.ఎస్.ఆర్ శాస్త్రి పర్యవేక్షణలో ఫేర్ వెల్ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తవ్వకాలను అరికట్టాలి

### జనసేన మండల అధ్యక్షులు బాలసుబ్రమణ్యం



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గుండ్లకమ్మ పరివాహక ప్రాంత గ్రామమైన కొలచనకోట రెవెన్యూ పరిధిలో గత కొన్ని రోజుల నుంచి ఇసుక అక్రమ దారులు అక్రమ తవ్వకాలు జరుపుతున్నారని కొలచనకోట గ్రామస్తులు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు నున్నా బాలసుబ్రమణ్యానికి తెలియపరిచారు. ఈక్రమంలో నున్నా బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు కొలచనకోట రెవెన్యూ పరిధిలోని ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆ ప్రాంతంలో త్రవ్వకాల వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ స్థానిక ఎం.పీ.డీ.వో ఎస్. వి .ప్రసాద్, తాహ సిల్దార్ ఎం .సుజన్ కుమార్, స్థానిక ఎస్సై బి.శివరామయ్య, విద్యుత్ శాఖ ఏఈ చెన్నారెడ్డిలను కలిసి సమస్యలను వివరించి అర్జీ రూపంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆరే0 వెంకటేశ్వర్లు, వీర మహిళ విభాగం అధ్యక్షురాలు కాకర్లపూడి హరిత, జనసేన పార్టీ నాయకులు నూనె శ్రీనివాసరావు, గుండా బత్తుల సోమశేఖర్, గడియాపూడి సత్యం, కనపర్తి శేషయ్య చౌదరి, దండే రామారావు, ఆర్ విజయ్‌కుమార్, పోన్నం అయ్యప్ప, కలవ ఏడుకొండలు, ఇమ్మానుయేలు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణపై ప్రత్యేక డ్రైవ్



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని పుచ్చకాయలపల్లి, ఎస్.కొత్తపల్లి, గొబ్బూరు గ్రామాలలో పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం చెత్త వేరువేతపై ప్రత్యేక కార్యక్రమం ఈవోపిఆర్ డికెజిఎస్‌రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈ డ్రైవ్ ప్రతి శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు గ్రామాల ప్రజలందరూ కూడా చెత్త నుండి రోడ్ల పక్కన కాలువలో వేయకుండా ఇంటి వద్దనే తడి,పొడి చెత్తగా వేరు చేసుకుని పంచాయతీ నుండి వచ్చే క్లాప్ మిత్రులకు ఇవ్వాలని తెలపడం జరిగిందని తద్వారా మన వీధి శుభ్రంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుకు, క్రాపు మిత్రులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం లోని ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి పూర్తి చేసుకుని ఆరో తరగతి లోనికి అడుగుపెడుతున్న విద్యార్థుల కొరకు ఏపీ మోడల్ స్కూల్ లో ప్రవేశాలకు ఈ నెల 25 నుండి మార్చి 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి తులసి తెలిపారు .ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఓసి, బిసి విద్యార్థులు రూ.150లు,ఎస్సీ, ఎస్టీ విద్యా ర్థులు 75 రూపాయలు ఆన్లైన్ రుసుము చెల్లించవలసి ఉంటుందని వెబ్సైట్ కొరకు www.csc.ap.gov.in లేదా www.apms.apcss ను సందర్శించాలని తెలిపారు. ఏప్రిల్ 20న పరీక్షతోపాటు అదే రోజు ఫలితాలను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 27వ తేదీ మెరిట్ లిస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని ఏప్రిల్ 30న సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం జూన్ నెల విద్యా సంవత్సరం ప్రారంభంలో ఆరవ తరగతిలో విద్యార్థులకు ప్రవేశంతో పాటు బోధన ఉంటుందని ఆమె తెలిపారు.

## పాదయాత్రగా శివస్వాములు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన శివాలయం నుంచి మహిమానిత పుణ్యక్షేత్రమైన శ్రీశైల క్షేత్రానికి శివ స్వాములు ఇరుముడితో పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. తర్లుపాడు మండల కేంద్రంలోని శివ స్వాములు 41 రోజులు ఉపవాస దీక్షతో శివమాలను ధరించి శనివారం రోజుస్థానిక నీలకంఠేశ్వరాలయంలో ఇరుముడి ధారణ చేశారు. మొదటగా శివాలయంలో శివ స్వాములు భక్తిశ్రద్ధలతో శివలింగానికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. శివ స్వాములు గోత్రనామాలతో పూజలు నిర్వహించి ఇరుముడి సంచులలో మల్లికార్జున స్వామికి సంబంధించిన పూజా సామాగ్రి పసుపు, కుంకుమ, గంధం, విభూతి, కర్పూరం, టెంకాయలు, బియ్యం, బిల్వదళాలు తో పూజలు నిర్వహించి ఇరుముడి పూజా కార్యక్రమాన్ని గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. పాదయాత్రగా బయలు దేరుతున్న శివ స్వాములకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు భాజా భజంత్రీలు భజన కార్యక్రమాలు కోలాటాల మధ్య వీడ్కోలు పలికారు.

## 'అన్నా'కు సన్మానం



మార్కాపురం, మేజర్‌న్యూస్: వైయస్సార్సీపి రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ సెక్రటరీగా నియమితులైన సానికొమ్ము శ్రీనివాసరెడ్డి శనివారం మాజీ ఎమ్మెల్యే, వైస్సార్సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో రాష్ట్ర అధినాయకత్వానికి పంచాయతీ రాజ్ వింగ్ సెక్రటరీగా పదవి నియామకానికి సిఫారసు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. అనంతరం సానికొమ్ము శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రాంబాబు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## మహాశివరాత్రి పండుగకు 80 ప్రత్యేక బస్సులు ఏర్పాటు: డిపో మేనేజర్



మార్కాపురం, మేజర్‌న్యూస్: శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీశైలం మల్లన్న దర్శనార్థం వెళ్లే భక్తులకు మార్కాపురం డిపో నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ నరసింహులు తెలిపారు. ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు బస్సులను ఏర్పాటు చేశామన్నారు. వెళ్లే భక్తుల రద్దీకు అనుగుణంగా ఏర్పాటు చేస్తామన్నారు. శివరాత్రి ఉత్సవాలు ముగింపు వరకు మార్కాపురం, ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం, తర్లపాడు నుంచి మూడు రోజులపాటు శ్రీశైలంకు 80 బస్సులు సర్వీసులను నడుపుతున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక బృందంగా ఏర్పడి వచ్చినవారికి ప్రత్యేక బస్సును ఏర్పాటు చేస్తామన్నారు.

## ప్రభుత్వ సర్వేలు త్వరగా పూర్తి చేయాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వం సూచించిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో మహబూబ్ బాషా కోరారు. శనివారం మండలంలోని రామలింగాపురం, గన్నవరం ఇమ్మడి చెరువు రాళ్లపల్లి గుడిపాటి పల్లి సచివాలయాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వేలను త్వరితగతిన సచివాలయ సిబ్బంది పూర్తిచేయాలని అన్నారు ఈ క్రమంలో గుడిపాటిపల్లి సచివాలయ పరిధిలో బీసీ, ఈడబ్ల్యూఎస్ రుణాలకు సంబంధించిన దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఒంగోలు అన్నమ్మ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: రెడ్డి సంక్షేమ సేవా సంఘం మార్కాపురం కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జంక్షన్ నందు శనివారం ప్రథమ స్వాతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహానికి నివాళు లర్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అల్పాహారము మరియు పూలదాత అయినటువంటి జవ్వాజి రామానుజుల రెడ్డి జార్జి కాలేజ్ ఏవో దరిమడుగు సహకరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి మార్కాపూర్ నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ మెంబర్ కందుల రామిరెడ్డి మరియు మాలపాటి వెంకట్ రెడ్డి (మొద్దు) కౌన్సిలర్ మారం రెడ్డి కృష్ణారెడ్డి , దరిమడుగు సర్పంచి బట్టగిరి గౌతమి గోపాల్ రెడ్డి , మార్కాపురం రెడ్డి సంఘం రూరల్ అధ్యక్షులు కుందూరు రమణారెడ్డి, టౌన్ అధ్యక్షులు తిరుమలరెడ్డి రామిరెడ్డి, మార్కాపురం నియోజకవర్గ కో కన్వీనర్ కర్ర వెంకట నరసింహారెడ్డి, వెన్న వెంకట్ రెడ్డి ,రెడ్డి మహిళా సంఘం సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, తాడిపత్రి చెన్నారెడ్డి, గోగిరెడ్డి వెంకటనా రాయణ రెడ్డి, ఐత్తుల వెంకట్ రెడ్డి, చదలవాడ రామిరెడ్డి, కందుల బలరాం రెడ్డి, ఆర్ వి సుబ్బారెడ్డి, గుంటక భాస్కర్ రెడ్డి, కందుల లక్ష్మీ రెడ్డి, గోరంట్ల వెంకటరెడ్డి, కుందూరు మల్లారెడ్డి, రావి చెంచి రెడ్డి, అంజి రెడ్డి, జయరాం రెడ్డి, వెంగల్ రెడ్డి, హనుమారెడ్డి, సుబ్బారెడ్డి, నాగేందర్ రెడ్డి రామకృష్ణారెడ్డి, బాలకృష్ణారెడ్డి, యోగి రెడ్డి, జె.రంగారెడ్డి, బి.చెన్నారెడ్డి, సత్యం, బి.రంగారెడ్డి, బి.కృష్ణారెడ్డి, టి.వెంకటేశ్వర్ రెడ్డి, బి.శంకర్ రెడ్డి, రెడ్డిసంఘ పెద్దలు, మిత్రులు, బంధువులు అందరూ పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు.

## నల్లమలలో శివ మాలదారుల రద్దీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మల్లన్న మంత్రం నల్లమలలో శివ మాలదారుల రద్దీ పెరిగింది. శ్రీశైల మల్లన్న దర్శనానికి ఇరుముడులతో స్వాములు కాలినడకన వెళ్తుండడంతో అటవీ ప్రాంతం శివనామస్మరణతో మార్మోగుతున్నది. వివిధ ప్రాంతాల నుంచి పాదయాత్రగా శ్రీగిరికి చేరుకుంటున్నారు. మల్లన్న మంత్రం దారిపొడవునా చలివేంద్రాలు, అన్నదానాలు ముందుకొచ్చిన స్వచ్ఛంద సంస్థలు సౌకర్యాల కల్పనలో విఫలమైన అధికారులు. నల్లమలలో శివ మాలధారుల రద్దీ పెరిగింది. శ్రీశైల మల్లన్న దర్శనానికి ఇరుముడులతో స్వాములు కాలినడకన వెళ్తుండడంతో అటవీ ప్రాంతం శివనామస్మరణతో మార్మోగుతున్నది. వివిధ ప్రాంతాల నుంచి పాదయాత్రగా శ్రీగిరికి చేరుకుంటున్నారు. వీరి సౌకర్యార్థం దారి పొడవునా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అన్నదాన కేంద్రాలు, చలివేంద్రాలు, పండ్లు, మజ్జిగ పంపిణీతోపాటు విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎండలు ముదరడంతో ఉదయం, సాయంత్రం స్వాములు నడక సాగించి మధ్యాహ్నం విశ్రాంతి తీసు కుంటున్నారు. శ్రీశైలానికి కాలినడక న వెళ్తున్న భక్తులు, శివమాలధారులకు అధికార యంత్రాంగం సౌకర్యా లు కల్పించడంలో విఫలమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సేద తీరేందుకు విశ్రాంతి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. సంబంధిత శాఖల అధికారులు సమావేశమై ఏర్పాట్లపై చర్చించాలి. శివరాత్రికి మూడు రోజుల సమయమే ఉండగా నేటికీ ప్రభుత్వపరంగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కాగా శివస్వాములు, భక్తులకు స్వచ్ఛంద సంస్థలు అండగా నిలుస్తున్నాయి.

# రాష్ట్ర యాదవ సంఘం నూతన కమిటీ సమావేశం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఒబిలిబోయిన వెంకటయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ సంఘం నూతన కమిటీ సమావేశము జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా యాదవులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను వాటి పరిష్కార మార్గాలను సూచించారు. ఈ సమావేశమునకు అధ్యక్షత వహించిన ఓ.వెంకటయ్య గిద్దలూరు నియోజకవర్గంలో యాదవ సామాజిక వర్గం ఎదుర్కొంటున్నటువంటి ప్రధాన సమస్యలను ప్రస్తావిస్తూ నియోజకవర్గంలో యాదవులను సంఘటితం చేయడం కొరకు ఈ సంఘం ఎంతగానో ఉపకరిస్తుందని, ఈ సంఘం ద్వారా యాదవులను చైతన్య పరుస్తూ రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగానూ యాదవులకు చేయూతనిస్తుందని తెలియజేశారు. జంగాల బాలయ్య (గిద్దలూరు నియోజకవర్గ అధ్యక్షులు) బొంత లక్ష్మీదేవి (మహిళా విభాగ అధ్యక్షురాలు) ఎన్.పీరయ్య (ఉపాధ్యక్షులు ) వేల్పుల మహేంద్ర (ఉపాధ్యక్షులు), పి గంగయ్య (ఉపాధ్యక్షులు), కే శ్రీనివాస్ (ప్రధాన కార్యదర్శి), ఎన్.రాజయ్య (ఉప కార్యదర్శి), ఉమా మహేష్ (ఉప కార్యదర్శి), ఎస్.ఈశ్వరయ్య (ఉప కార్యదర్శి), ఎస్.అల్లూరయ్య (కోశాధికారి) అను వీరికి రాష్ట్ర అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్, ఎంప్లాయిస్ అధ్యక్షులు ఓ.వెంకటయ్య చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ సంఘంను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర జిల్లా, నియోజకవర్గ ప్రతినిధులు, నంద్యాల శ్రీనివాసులు రిటైర్డ్ ప్రిన్సిపాల్, జంక వెంకటేశ్వర్లు ఎంఈఓ, చల్లా రమేష్, యాదవ సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.

# గాయపడిన గురుకుల విద్యార్థికి రూ.2లక్షలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: గాయపడిన గురుకుల విద్యార్థికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి రూ.2 లక్షలు సీఎం.ఆర్.ఎఫ్ నిధులు మంజూరు చేయించారు. రెండు రోజుల క్రితం వేడి పాలు మీద పడి టంగుటూరు జ్యోతిబాపులే గురుకుల 5 తరగతి విద్యార్థి మధుమోహన్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆస్పత్రిలో విద్యార్థిని పరామర్శించిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సీఎం.ఆర్.ఎఫ్ నిధులతో వైద్యం అంది స్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన మరుసటి రోజే ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడి మంత్రి రూ.2 లక్షల సీఎం ఆర్.ఎఫ్.ఎల్.ఓసి మంజూరు చేయించారు. ఈ ఎల్.ఓ.సిని విద్యార్థి తల్లిదండ్రులు శనివారం నాడు ఆసు పత్రి యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యే క శ్రద్ధ తీసుకుని వైద్యం చేయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విద్యార్థి తల్లిదండ్రుల కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు శివాలయంలో అన్నదానం

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని గొబ్బూరు గ్రామంలో శివమాల దీక్ష తీసుకొని ఇరుముడి సమర్పించే ఆదివారం గ్రామ శివాలయంలో ప్రజలందరికీ అన్నదానం కోసం గ్రామ సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ యాదవ్ 2.50 క్వింటాలు బియ్యం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొనాలని తెలిపారు.

## నేడు శ్రీ ఆదిత్య కళాశాల ఫేర్‌వెల్ డే



పామూరు, మేజర్ న్యూస్: నేడు ఉదయం 10 గంటలకు పట్టణం లోని అనిల్ గార్డెన్స్‌లో శ్రీ ఆదిత్య జూనియర్ కళా శాల వీడ్కోలు (ఫేర్వల్ డే) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ ఆదిత్య కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు తెలిపారు. కళాశాల జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు ఫేర్వల్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ ఎం.భీమా నాయక్, పొదిలి బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు బెల్లంకొండ విజయలక్ష్మి, బెల్లంకొండ శ్రీనివాసరావు, వీరశెట్టి విద్యాసంస్థల డైరెక్టర్ వి.కృష్ణంరాజు తోపాటు పలువురు హాజరవుతున్నారని శ్రీ ఆదిత్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు తెలిపారు.

## సారస్వత నికేతనాన్ని సందర్శించిన మొబైల్ కోర్ట్ న్యాయమూర్తి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని మహోన్నత గ్రంథాలయం సారస్వత నికేతనాన్ని శనివారం ఒంగోలు జిల్లా మొబైల్ కోర్టు న్యాయమూర్తి వివిఎస్ రామారావు దంపతులు సందర్శించడం జరిగింది. గ్రంథాలయంలో ఉన్న అత్యంత అపురూపమైన తెలుగు సాహిత్య పుస్తకాలను, తాళపత్ర గ్రంథాలను, మహాత్మా గాంధీ విడిచి వెళ్లిన చేతి కర్రను భద్రపరిచిన కర్రను పరిశీలించి పరమానందం చెందారు. భారతదేశ స్వాతంత్రం 1947లో ప్రచురించిన ఆనాటి పత్రికలను పరిశీలించడం గమ నార్హం. ఈ గ్రంథాలయాన్ని సందర్శిం చడం అనే నా కోరిక ఈరోజు తీరిందని, ఈ గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనం తరం నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా న్యాయమూర్తికి దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పోస్టర్ పుస్తకాన్ని అందించారు. కార్యక్రమంలో ప్రస్తుత గ్రంథ పాలకులు శ్రీవల్లి, శాంతారామ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణస్వామిని దర్శించుకున్న కదిరి పార్థసారథి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో శనివారం మండలంలోని కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారథి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణస్వామిని దర్శించుకుని అనంతరం ప్రత్యేక మండపారాధనలో నిర్వహిస్తున్న హెూమపూజల్లో పాల్గొన్నా రు.అనంతరం అర్చకులు వేదపండితులు స్వామివారి పట్టువస్త్రంతో పార్థసారథిని పలువురిని సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరిపార్థసారథి వెంట షేక్ బుజ్జి (సర్పంచ్), యస్ పి.నాయుడు, యం. కాశిరెడ్డి, టి.లక్ష్మీనారాయణ, సున్న నారాయణ పలువురు నాయకులు పాల్గొన్నారు.



## వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కె.విని సత్కరించిన నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కెవి రమణారెడ్డిని శనివారం మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డిలు మర్యాద పూర్వక కలిసి పూలమాలవేసి, శాలువాలు కప్పి శుభా కాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు ఉంది ప్రజలకు మరిన్ని సేవలు అందిం చాలని వారు ఆకాంక్షించారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కెవి రమణారెడ్డిని సన్మానించిన వారిలో కంభం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## సానికొమ్మును సన్మానించిన వైకాపా నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ సెక్రెటరీగా నియమితులైన సానికొమ్ము శ్రీనివాసరెడ్డిని శనివారం మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, జిల్లా సేవా దల్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, మాజీ జెడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు లు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

## మాజీ ఎమ్మెల్యే కేపిని సన్మానించిన సానికొమ్ము



పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కేపీ కొండారెడ్డిని శనివారం వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ సెక్రటరీగా నియమితులైన సానికొమ్ము శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కేపీ కొండారెడ్డికి పూలమాలవేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జి శ్రీనివాసులు, ముల్లా జాకీర్ తదితరులు ఉన్నారు.

# రికార్డు ట్యాంపరింగుపై విచారణ జరిపించండి

– రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియాకు బీసీ నేత చిరంజీవి ఫిర్యాదు –

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు తహసిల్దార్ కార్యాలయంలో డీకే రిజిస్టర్లను ట్యాంపర్ చేశారనే ఫిర్యాదుపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాంప్రకాష్ సిసోడియా, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఆదేశించారు. శనివారం ఒంగోలు వచ్చిన రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాంప్రకాష్ సిసోడియాను బీసీ సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బంక చిరంజీవి కలెక్టరేట్లో కలిశారు. ఒంగోలు తహసిల్దార్ కార్యాలయంలో డీకే రిజిస్టర్ ట్యాంపర్ అయినట్టుగా అప్పటి తహసిల్దార్ కొండారెడ్డి చిరంజీవి ఇచ్చిన ఎండార్స్మెంటులను బంక చిరంజీవి స్పెషల్ చీఫ్ సెక్రటరీకి అందజేశారు. తన కస్టడీలో ఉండాల్సిన రికార్డు ట్యాంపర్ అయినట్టుగా ఎండార్స్మెంట్ ఇచ్చిన తహసిల్దార్ కొండారెడ్డి చిరంజీవి, రికార్డు ట్యాంపర్ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం అనేక అనుమానాలకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఆఫీసులో రికార్డుల్ని దారిని పోయే వ్యక్తులు ట్యాంపర్ చేసే అవకాశం లేదన్నారు. ఇంటి దొంగలే రికార్డు ట్యాంపర్ చేయడంతో, తహసిల్దార్ కొండారెడ్డి చిరంజీవి పోలీసులకు ఫిర్యాదు చేయలేదని బంక చిరంజీవి



సిసోడియాకు ఫిర్యాదు చేశారు. రెవిన్యూ ఆఫీసుల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగ యువతను కూడా మోసగిస్తున్నారని, ఈ క్రమంలో ఒంగోలు వన్ టౌన్‌లో నమోదైన క్రిమినల్ కేసు ఎఫ్ఐఆర్ కాపీని బంక చిరంజీవి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియాకు ఇచ్చారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీగా తాను అనేక జిల్లాల్లో పర్యటించారని, తనకు ఇలాంటి అనైతికమైన నేరానికి సంబంధించిన ఫిర్యాదు అందలేదని, తక్షణమే విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ తమీం అన్సారియాను ఆదేశించారు.

# మహాశివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

### డిపో మేనేజర్ షయానా బేగం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా కనిగిరి ఆర్టీసీ డిపోనుండి వివిధ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు కనిగిరి ఆర్టీసీ డిపోమేనేజర్ యండి షయానాబేగం తెలిపారు. శనివారం మండలకేంద్రమైన సి.ఎస్.పురం బస్టాండు కూడలి అదేవిధంగా మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆవరణ, భైరవకోనలను పామూరు సిఐ భీమానాయక్, స్థానిక యస్ఐ ఆర్.సుమన్ సిబ్బందితో సందర్శించి ఆర్టీసీ పార్కింగ్ వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ కనిగిరిడిపో నుండి మహాశివరాత్రికి 40ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు అందులో భాగంగా నారాయణస్వామి, భైరవకోనలకు 25బస్సులు నడుపుతున్నట్లు సాధారణ టికెట్ ధర చెల్లించి భక్తులు ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని అవసరమైన పక్షంలో ఇంకా అదనంగా బస్సులు నడుపుతున్నట్లు మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంనకు బుధ, గురువారం రెండు రోజులు ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆటోలు ఇతర ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా సురక్షితమైన ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఆర్టీసివారికి భక్తులు ప్రజలు సహకరించాలని డిపో మేనేజర్ షయానాబేగం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఆయా దేవస్థానంల సిబ్బంది ఉన్నారు.

## డాక్టర్ మద్దాలికి జాతీయ సాహిత్య, సాంస్కృతిక కళాభూషణ్ పురస్కారం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: కళ కోసం బతుకుతూ కలల ను ఆదరించాలని ఉద్దేశంతో సాహిత్య రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొందిన చీమకుర్తి కు చెందిన డాక్టర్ మద్దాలి మాధవరావు జాతీయ సాహిత్య సాంస్కృతిక కళా భూషణ్ పురస్కారం అందుకున్నారు.అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ మద్దాళి మాధవరావును ఘనంగా సత్కరించి, పురస్కారంను అందచేశారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ షర్మిల సంపత్ వారు గౌరవ అతిథిగా శ్రీనిధి వెటర్నరీ జూనియర్ కళాశాల డైరెక్టర్ వాయిల విజయరత్నం అలాగే సామాజికవేత్త డాక్టర్ కొలకలూరి రవిబాబు ఎల్ సి ఎస్ ఫౌండేషన్ సెక్రెటరీ బుచ్చే స్వరరావు. మీడియా ప్రతినిధి షేక్ నాజీర్ అహ్మద్ అలాగే కృష్ణ శర్మ తదితరులు హాజరై డాక్టర్ మద్దాలి మాధవరావు ఘనంగా సత్కరించారు. ఈ పురస్కారం రావడం పట్ల నాకు చాలా సంతోషకరంగా ఉందని, శ్రీ అభయ కళ రాధనా సాంస్కృతిక సాహిత్య సేవ సంస్థ ఆధ్వర్యంలో 108మంది కవులకు పురస్కారాలు అందజేసి భరతనాట్య విభాగంలో చిన్నపిల్లలకు




సుమారు 200 మంది విద్యార్థులకు పురస్కారాలు అందజేశామని తెలియజేశారు. చీమకుర్తిలో పోలీస్ స్టేషన్ వద్ద ఘంటసాల విగ్రహం పక్కనే గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. త్వరలో 201 మందికి కవులకు కవి సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నామని ఈ సభ ముఖంగా తెలియజేశారు. అనంతరం డాక్టర్ మద్దాలి మాధవరావును పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి మెమొంటో సర్టిఫికెట్ లను అందజేసి ఘనంగా సత్కరించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి పార్థసారధి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన ప్రముఖ నాయకులు, నీటిసంఘం డైరెక్టర్ యాసంవెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ దంపతుల కుమారుడు శ్రీకాంత్ నాయుడు వెన్నెలల వివాహం ఇటీవల జరిగినది. ఈసందర్భంగా శనివారం జరిగిన సత్యనారాయణస్వామి వ్రతపూజలు జరగ్గా మండలంలోని కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, పలువురు పాల్గొని నూతన దంపతులు శ్రీకాంత్ వెన్నెలలను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, యాసం వెంకటేశ్వర్లు, పసుపులేటి శ్రీనివాసులు, యం.వి.నారాయణరెడ్డి, యస్.పీరయ్య, యన్.నారాయణ, పలువురు నాయకులు, బంధుమిత్రులు, అభిమానులు పాల్గొన్నారు.

## పిపిపిపి సర్వేను పరిశీలించిన ఎంపీడీవో, ఈవోఆర్డీ



కొమరోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్షిప్ సర్వేను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో మస్తాన్వలి, ఈఓఆర్‌డి బ్రహ్మయ్య శనివారం నాడు సిబ్బంది చేస్తున్న సర్వేను ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న సిబ్బందికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుని, అలాగే స్థానికులు అడిగిన అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబం కు సంబంధించి సర్వేనెంబర్ తప్పక ఏర్పాటు చేసిన సిబ్బంది నిర్వహించాలని ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని సూచించడం జరిగింది. సర్వేలో సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచనలు సలహాలు రూపంలో తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రేడ్ 5, 6 కార్యదర్శులు, హెల్త్ వర్కర్లు, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయాలను సందర్శించిన ఎంపీడీవో

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నల్లగుంట్ల, దద్దవాడ, తాటిచెర్ల గ్రామపంచాయతీల సచివాలయాలను శనివారం స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. సందర్భంగా సచివాలయంలో సిబ్బంది హాజరును పరిశీలించి కార్యదర్శులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. సిబ్బంది ఫీల్డ్ వర్క్‌కు వెళ్ళినట్లయితే తప్పక మూమెంట్ రిజిస్టర్‌లో రాసి ఉంచాలని లేదా డిడిఓకు సమాచారం అందించి ఉండాలని తెలియజేశారు. ప్రభుత్వం ఆయా రకాలుగా చేపట్టిన సర్వేలను ఎప్పటికప్పుడు పూర్తి చేసి మండల నివేదికలో ముందంజలో ఉండేలా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అన్నా

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని మాల్యవంతునిపాడు గ్రామంలో కాసు వెంకటేశ్వరరెడ్డి, అనంత లక్ష్మి కుమార్తె వివాహానికి హాజరుఅయి నూతన వధువు లక్ష్మి పావనిని ఆశీర్వ దించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## రైతు విశిష్ట సంఖ్య కార్యక్రమంపై అవగాహన సదస్సులు

దొనకొండ, మేజర్‌న్యూస్: రైతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు విశిష్ట సంఖ్య కార్యక్రమం పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ తెలియజేశారు. అందులో భాగంగా శనివారం మండలంలోని కొచ్చర్లకోట రైతు సేవా కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు ఉన్న ప్రతి రైతుఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు డి.ఈశ్వర్ రెడ్డి, సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న డాక్టరమ్మ

**కాలవలో కొట్టుపోయిన యువకుడి కోసం బంధువుల ఎదురుచూపులు**

**శుభకార్యానికి వెళ్తూ చూసి చలించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

**గాలింపు చర్యలు చేపట్టాలని పోలీస్, ఫైర్ అధికారులకు, రిస్క్ టీంకు ఫోన్‌లో ఆదేశాలు**



దర్శి, మేజర్‌న్యూస్ : కాలవలో కొట్టుకుపోయిన యువకుని మృతదేహాన్ని వెలికి తీసేందుకు చర్యలు తీసుకోవాలని మరోసారి దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఔదార్యం చూశామని అక్కడి ప్రజలు అంటున్నారు. దర్శి నుండి కురిచేడు వెళ్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కురిచేడు రోడ్‌లోని సాగర్ కెనాల్ వద్ద దర్శి మండలం, వెంకటాచలం పల్లి పంచాయతీ పరిదిలోని నడింపల్లి గ్రామానికి చెందిన పుప్పాల వీరనారాయణ అనే వ్యక్తి ప్రమాద వశత్తు కాలువలో పడిపోగా అటుగా వెళ్తున్న దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ అక్కడ గుమికుడి ఉన్న ప్రజలను చూసి ఆగి విషయం తెలుసుకొని వెంటనే దర్శి డీఎస్ స్పీ బి. లక్ష్మీనారాయణని, దర్శి ఎస్.ఐ మురళిని ఫోన్లో సంప్రదించి ఈతగాళ్ళను పిలిపించాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా యువకుడి ఆచూకీ తెలియజేయాలనీ ఆదేశించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని చెప్పారు.

# ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలి

**మునిసిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే కొండయ్య**




చీరాల, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి నియోజకవర్గం అభివృద్ధికి అధికారులందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సమావేశంలో శాఖల వారీగా ఎమ్మెల్యే సమీక్షించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తేనే క్షేత్రస్థాయిలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు చేరుతాయని చీరాల ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, కమిషనర్ అబ్దుల్ రషీద్, చీరాల, వేటపాలెం తహసిల్దార్‌లు గోపికృష్ణ, పార్వతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గంజాయి ముఠా అరెస్ట్

**నాలుగు కేజీలు గంజాయి స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన దర్శి డిఎస్పీ**

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గంజాయి అమ్ముతున్న నలుగురు నిందితులను ముండ్లమూరు పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి నాలుగు కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముండ్లమూరు పోలీస్ స్టేషన్లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ బి.లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఈనెల 21న శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో మండలంలోని వేంపాడు గ్రామం వద్ద ఆంజనేయ స్వామి గుడి వద్ద గంజాయి అమ్ముతున్న ముద్దాయిలైన ఈదర గ్రామానికి చెందిన జడ లక్ష్మీనారాయణ, బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, నాగరాజు పల్లి గ్రామానికి చెందిన జడ శ్రీహరి, బాపట్ల జిల్లా, మార్టూరు మండలం' నాగరాజు పల్లి గ్రామానికి చెందిన మొగిలి వంశీ, బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, ఉప్పు శివ అలియాస్ గోపాల్ నాగరాజుపల్లి రోడ్డు సెంటర్ సంపత్‌నగర్ మార్టూరు, నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. జడ లక్ష్మీనారాయణపై గతంలో మార్టూరు, చీరాల వన్ టౌన్, నరసరావుపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్లో గంజాయి కేసులు నమోదయ్యాయని, అదేవిధంగా నిందితులైన ఉప్పు శివ, గోపి మీద కూడా వేటపాలెం పోలీస్ స్టేషన్లో నందు గంజాయి కేసు నమోదు అయి ఉన్నాయని, నిందితుడు శ్రీహరి పై కూడా గతంలో మార్టూరు పోలీస్ స్టేషన్లో మూడు వివిధ కేసుల్లో నమోదు కాబడి ఉన్నవి, తాజాగా ముద్దాయిలందరూ కలిసి గత కొంతకాలంగా సామర్ల కోటకు చెందిన ఓ వ్యక్తి దగ్గర నుండి గంజాయి కొనుగోలు చేసి బాపట్ల జిల్లాలోని మార్టూరు, ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాల వారికి తెలిసిన వ్యక్తుల ద్వారా గంజాయి అమ్మటం చేస్తున్నారని, దర్శి సీఐ వై.రామారావు, ముండ్లమూరు ఎస్ఐ నాగరాజులకు సమాచారం రావడంతో వారి కదలికలపై నిఘావంచగా ఈనెల 21న నా మార్టూరు నుండి నలుగురు ముద్దాయిలు మండలంలోని ఈదర గ్రామానికి వచ్చి అక్కడ నుండి ఒంగోలు పోతుండగా వేంపాడు జంక్షన్ వద్ద వారిని ముండ్లమూరు ఎస్ఐ వై.నాగరాజు వారిని అదుపులోకి వారి వద్ద నుండి నాలుగు కేజీలు గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు. దర్శి సిఐ వై.రామారావు కేసు దర్యాప్తు చేపట్టి ముద్దాయిలపై ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ కింద ముద్దాయిల ను అరెస్ట్ చేసి కోర్ట్‌లో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. గంజాయి వ్యాపారుల పై నిఘా ఉంచి వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకున్న సి.ఐ రామారావు, ఎస్.ఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, పి.సి మహేష్, హోమ్ గార్డ్ ఖాసీంలను ఎస్పి ఏఆర్.దామోదర్, డిఎస్పి లక్ష్మినారాయణ అభినందించారు. కేసులో పురోగతి కనపరిచిన సిఐ, ఎస్ఐ, సిబ్బందికి రివార్డు అందచే

# భూ అక్రమార్కులను వదలొద్దు

**మొదటి పేజీ తరువాయి** పిడి శ్రీనివాస ప్రసాదు, అసిస్టెంట్ ఫారెస్ట్ కన్జర్వేటర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, తహసిల్దార్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు నగర శివారు లోని ఎన్. అగ్రహారం గ్రామంలో గతంలో పేదలకు కేటాయించిన ఇళ్ళ స్థలాల లేఅవుట్‌ని సిసోడియా పరిశీలించారు. దీనికి సంబంధించిన వివరాలను జాయింట్ కలెక్టరు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా వారి వెంట హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, తహసీల్దార్ వాసు, ఇతర అధికారులు ఉన్నారు.

### భూ అక్రమాలపై ఆరా

ఒంగోలు, పరిసర ప్రాంతాలలో నకిలీ డాక్యుమెంట్లు, స్టాంపులు, ఫోర్జరీ సంతకాలతో రెండేళ్ళ క్రితం వెలుగుచూసిన భూ అక్రమాలపై సిసోడియా ఆరా తీసారు. జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, జాయింట్ కలెక్టరు



ఆర్.గోపాలకృష్ణతో ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ అక్రమాలపై ఇప్పటికీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పడినందున ఎన్ని కేసులు నమోదయ్యాయి, వాటి దర్యాప్తు పుతోగతి, చార్జి షీటు దాఖలు, తదితర అంశాలపై ఆయన ఆరా తీసారు. ఈ కేసులకు సంబంధించిన స్థలాలు, వ్యవసాయ భూములపై రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, ఇతర పత్రాలను పరిశీలించి వాటికి సంబంధిచిన వాస్తవ యజమానులను, డాక్యుమెంట్లను గుర్తించాలన్నారు. స్థలాలకు ఫేక్ డాక్యుమెంట్స్ ఎవరు సృష్టించారో ఆధారాలను సేకరించాలని ఆదేశించారు. ఇందుకోసం రెవిన్యూ, పోలీసు, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సిసోడియా చెప్పారు. సిట్ పరిధిలోకి రాని కేసులను తొలగించాలని, మిగతా కేసులలో విచారణ వేగవంతం చేయాలని దిశా నిర్దేశం చేసారు. దీనిపై కలెక్టరు మాట్లాడుతూ 15 రోజులలోగా సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో రిజిస్ట్రేషన్ శాఖ డిఐజీ పుష్పలత, జిల్లా రిజిస్ట్రార్ ఏ. బాలంజనేయులు, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, పలువురు సిఐలు, ఎంఆర్వో వాసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ చర్చ్
బేర్ క్రిష్టియన్ హాస్పిటల్ వారిచే నిర్వహించబడుతున్న
ఉచిత దంతవైద్యశిబిరం
ది. 24/02/2025 మరియు 25/02/2025 వరకు
ఉదయం గం.9-00ల నుండి మధ్యాహ్నం గం.2-00వరకు (రెండు రోజులు మాత్రమే)
బేర్ క్రిష్టియన్ హాస్పిటల్ నందు అమెరికా దేశము నుండి ప్రఖ్యాతి గాంచిన దంత వైద్యులు

డా. జెర్రి రౌష్ M.D.S., మరియు
డా. ఎలిజబెత్ శరణ్య M.D.S., గార్లు
ఈ శిబిరంలో అత్యాధునిక పరికరాలతో ఉచితముగా దంత వైద్యసేవలు అందించెదరు
వివరములకు... బేర్ క్రిష్టియన్ హాస్పిటల్, బేరుపేట, చీరాల - 523 155
Ph-No: 08594-236984, Cell-No: 7674978920.

## మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జడ్పీటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య మరియు ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి 90 రోజులకి ఒకసారి జరగాల్సిన సర్వసభ్య సమావేశం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందువల్ల కోడును ఉల్లంఘించకుండా కార్యక్రమం శనివారం ఏర్పాటు చేసి ఎలాంటి ప్రసంగాలు చేయకుండా కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమానికి మండలంలోని సంబంధిత శాఖ అధికారులు నాయకులు హాజరయ్యారు.

## తడి పొడి చెత్తను గృహాలలో నుండి తీసుకువెళ్తున్న పంచాయతీ కార్మికులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మరియు పంచా యితీ రాజ్ శాఖ మంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మరియు పంచాయితీ రాజ్ జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం ఈనెల 22వ తేదీ నుండి 23వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామా పంచాయతీలలో ఉదయం నుండి ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త సేకరించి పంచాయితీ సిబ్బంది తీసుకువెళ్లాలి అనే ఆదేశాల మేరకు శనివారం నిజాంపట్నం పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి తడి పొట్టి చెత్తను సేకరించి తరలిస్తున్న శానిటేషన్ సిబ్బంది ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి కె.ఎల్. ప్రభాకర్, ఈవోపీఆర్డి ఎం. రవిశంకర్, నిజాంపట్నం మరియు ఆముదాలపల్లి కార్యదర్శిలు యం. శ్రీనివాసరావు, బి. మురళీకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

## దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: దీర్ఘకాలంగా ఉన్న బ్యాంకర్ల సమస్యలను పరిష్కరించాలని అల్ ఇండియా యూనియన్ బాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మెండు మహేంద్ర భాస్కరరావు అన్నారు.శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ యునేటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ మార్చి 24,25 న దేశ వ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చారన్నారు.వ్యాపారానికి సంబంధించిన తగిన ఉద్యోగులను నియమించి వారానికి 5 రోజులు పని దినాలు అమలుపరచాలన్నారు.కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగులను నియమించి కూడదని ఉద్యోగులపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు.పై సమస్యల పరిష్కారానికి యూనిటెడ్ ఫారం సమ్మెకు పిలుపునిచ్చిందన్నారు.ప్రభుత్వం సత్వరమే సమస్యలను పరిష్కరించాలని భాస్కరరావు కోరారు.ఈ కార్యక్రమంలో ఎం.జానకిరామ్,అమన్ సింగ్ ,నరసింహమూర్తి,బోళ్ల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన రామలక్ష్మి



నిజాంపట్నం మేజర్‌న్యూస్: రేపల్లే డివిజనల్ అధికారిని ఎన్. రామలక్ష్మి శనివారం నిజాం పట్నం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సంద ర్భంగా మండల స్థాయి అధికారులు మరియు వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసే కేంద్రాలలో అధికారులు పగడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. నిజాంపట్నం మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రులు ఓటు వేసేందుకు రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇంటర్ విద్యార్థులకు కొద్ది రోజులలో పరీక్షలు నిర్వహించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసే క్రమంలో నిజాంపట్నం లో ఉన్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని వేరే ప్రాంతానికి మార్చటానికి కారణాలు ఏమిటి అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె చెబుతూ ప్రస్తుతానికి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు విద్యార్థులకు పరీక్ష రాయటానికి బస్సులు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల వెంట రెవెన్యూ సిబ్బంది ఉండి వారిని తీసుకుని వెళ్లి పరీక్షలు రాసిన తదుపరి అదే బస్సులో మరలా తీసుకువచ్చి కళాశాలలో వదిలేస్తామని ఆమె చెప్పారు ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తరలించిన సంగతి నాకు తెలియదని అది కలెక్టర్ పరిధిలో ఉంటుందని నేను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని ఆమె చెప్పారు. ఆమెతోపాటు తాసిల్దార్ షాకీర్ పాషా, పల్లవసేన జిల్లా అధ్యక్షులు మోపిదేవి శివ నాగరాజు, ఉన్నారు.

## జడ్పీటిసి సుబ్బయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ ఆదేశాల అనుకూలంగా జడ్పీటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిజాంపట్నంలో నిర్వహించారు. ముందుగా రేపల్లె ఆర్డిఓ ఎన్. రామలక్ష్మి నిజాంపట్నం వచ్చిన సందర్భంగా ఆమెను తాసిల్దార్ కార్యాలయంలో సుబ్బయ్య కలిసి ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ఓటు వేయాలని ఆర్డిఓ రామలక్ష్మిని మరియు తాసిల్దార్ షాకీర్ పాషా ను కోరారు. మరియు వారికి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యాలయంలో విఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బందిని కలిశారు ఓటు హక్కు ఉన్నవారు అందరూ మంచి వ్యక్తిత్వం ఉన్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని సుబ్బయ్య వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రామారావు, సురేంద్ర, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పచ్చిపట్ల గంగరాజు, కొండేపు శ్రీనివాసరావు, సునీల్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి నివాళులర్పించిన డాక్టర్ సర్దార్ బేగ్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్.టి.ఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య పోరాట యోధుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. సర్దార్ బేగ్ ఉయ్యాలవాడ నరసింహా రెడ్డికి ఘనంగా నివాళులు అర్పిస్తూ, భారత స్వాతంత్ర్య పోరాటానికి ఆయన చేసిన విశేష కృషిని తెలియజేస్తూ. ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి భారతదేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నిజమైన దేశభక్తుడు, అతని ధైర్యం, నిస్వార్థత, దేశం పట్ల అచంచలమైన నిబద్ధత మాకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. ఆయన స్మృతికి నమస్కరిస్తున్నాము. ఆయన మూర్తీభవించిన విలువలను నిలబెట్టడానికి మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాము. భారత స్వాతంత్ర్యానికి బాటలు వేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను ఈ వేడుక ఘనంగా స్మరించుకుంది. డాక్టర్ ఈ గౌతమి అసిస్టెంట్ ప్రొఫెసర్, ఓ. ఎస్. ఎ నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్. సోమేశ్వరరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ఎస్. బ్లెస్సీ సాగర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం: కమిషనర్



రేపల్లే మేజర్ న్యూస్: సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని రేపల్లె పట్టణంలో తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు తెలియచేశారు. నో ప్లాస్టిక్ అనే నినాదంతో శనివారం రేపల్లె పట్టణంలోని ప్రధాన రహదారులలో ప్రజరోగ్య సిబ్బంది, మెప్మా సిబ్బంది తో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించటం తో పాటు, ప్రధాన రహదారులలో చెత్త, బిల్డింగ్ మెటీరియల్ లాంటి వ్యర్థాలను వేయకుండా వ్యాపారస్తులు రోడ్లను శుభ్రంగా ఉండేటట్లు చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటేషన్ సెక్రటరీ యన్. సురేంద్రకుమార్, ప్రజరోగ్య సిబ్బంది, మెప్మా సిబ్బంది, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## సబ్ జైల్లో ఖైదీలకు ఉచిత న్యాయవిజ్ఞాన అవగాహన



రేపల్లే, మేజర్‌న్యూస్: సబ్ జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు న్యాయస్థానాలలో అమలు చేస్తున్న చట్టాలు వాటి వలన కలిగే సత్ఫలితాలు గురించి ఉచిత న్యాయ విజ్ఞాన అవగాహన కలిగి ఉండాలని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం సాయంత్రం రేపల్లె సబ్ జైల్ నందు ఖైదీలకు వివిధ చట్టాల అమలు వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థఆధ్వర్యంలో ఖైదీలకు ఉచితన్యాయ విజ్ఞాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్. అరెస్టులు, బెయిలు, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందవచ్చు దానికి సంబంధించిన చట్టాలు గురించి ఖైదీలకు వివరించారు. సబ్ జైల్లో అందుతున్న భోజన వసతులు ఇతర సదుపాయాల గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది కొండపల్లి శ్రీనివాసరావు. సబ్ జైలు అధికారి టి వెంకటేశ్వరరావు, జైలు సిబ్బంది, కోర్టు సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## అధిక ధరలకు అమ్మిన వారిపై చర్యలు: పద్మావతి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఎరువుల దుకాణదారులు ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు. శనివారం మండలంలోని రాంబట్ల వారి పాలెం గ్రామంలోని లక్ష్మి శ్రీనివాస్ జనరల్ ట్రేడర్స్, మాధవి ఎంటర్ప్రైజెస్ షాపులను తహసిల్దార్ పద్మావతి, మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు తనికి నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ మండలంలోని ఎరువుల దుకాణదారులు ఎమ్మార్పీ రేట్లకే ఎరువులు, పురుగు మందులు అమ్మాలని ఆమె అన్నారు. లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి, ఎమ్మార్పీ ధరలతో కూడిన బోర్డు తప్పనిసరిగా ఉండాలి.

## ద్విచక్రవాహనాలను మైనర్లకు ఇవ్వొద్దు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు మైనర్లు అయి న తమ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని రూరల్ సి ఐ హరికృష్ణ అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్లపాలెం ఎం వి రాజుపాలెం ఇస్లామ్ పేట లో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో హరికృష్ణ మాట్లాడుతూ ప్రజలు కలసి మెలసి ఉండాలన్నారు.ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలన్నారు.సైబర్ నేరాలపై అవగాహన ఉండాలన్నారు.వాహనదారులందరు హెల్మెట్ ధరించాల న్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం ఉండేలా అందరూ కలసి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రవీంద్ర ,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష, మాజీ ఎంపీటీసీ బాజి ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: పారిశుధ్యం పై గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని రేపల్లె డివిజనల్ పంచాయతీ అధికారి, చెరుకుపల్లి,నగరం మండలాల పంచాయితీ రాజ్ విస్తరణాధికారి కె జి ఏ శ్రీనివాసన్ అన్నారు. పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 22,23 తేదీలలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని గ్రామ పంచాయితీ కార్యదర్శులు నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఈ విజయబాబు, జి మురళీకృష్ణ, టి వెంకటేశ్వర్లు, జి మహేష్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలి



నగరం, మేజర్‌న్యూస్ : నిజాయితీగా నిలబడే పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకు ఓటువేసి గెలిపించాలని రైతు సంఘం నాయకుడు పి. నరసింహారావు కోరారు. శనివారం మండల కేంద్రమైన నగరంలో ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావు గెలుపును కాంక్షిస్తూ ఆయన ప్రచారం చేశారు. ఎయిడెడ్ విద్యా సంస్థల బలోపేతానికి ఎన్నో పోరాటాలు చేసి ప్రజా సమస్యలపై నిరంతరం చట్టసభల్లో మాట్లాడేది ఒక్క పిడిఎఫ్ అభ్యర్థి మాత్రమేనన్నారు. ఉపాధ్యాయులకు కేటాయించిన స్థానాల్లో రాజకీయ పార్టీలు పోటీ చేస్తున్నప్పటికీ పిడిఎఫ్ అభ్యర్థి గెలుపు సునాయాసమని నరసింహారావు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు మణిలాల్, యుటిఎఫ్ నాయకులు కె. సాయిప్రసాద్, ఎం. చంద్రరావు, ఎవి లక్ష్మణరావు, కె. గోపి, జి. మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## మేదుస్ టాలెంట్ టెస్ట్‌లో నిజాంపట్నం పాఠశాల విద్యార్థులకు ర్యాంకులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పవిత్ర వెల్ఫేర్ సొసైటీ చెరుకుపల్లి మండలం ఊచావారిపాలెం వారు నిర్వహించిన బాపట్ల జిల్లాస్థాయి మేదూస్ టాలెంట్ టెస్ట్ లో బాపట్లజిల్లా నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 3 బహుమతులు సాధించారు. 10 వ తరగతి విభాగంలో మన్నెం భాగ్యశ్రీ రేఖ జిల్లా స్థాయిలో 5వ ర్యాంక్, మరియు దొంతిబోయిన వెంకట నన్నోరమ్మ జిల్లా స్థాయిలో 10వ ర్యాంక్ 8వ తరగతి విభాగంలో పీతా సాకేత్ జిల్లా స్థాయిలో లో 4వ ర్యాంక్ సాధించారని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. మరియు ఎంపీపీ ఎస్ శివపురం పాఠశాల నుండి 5వ తరగతి విభాగంలో కొలగాని ఉత్కృక్ష జిల్లాస్థాయిలో 5వ ర్యాంక్ సాధించిన ట్లు పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారావు శనివారం తెలియ జేశారు. బహుమతులు సాధించిన విద్యార్థులకు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు షేక్ మౌలాలి ఆధ్వర్యంలో మొదటి స్వాతంత్ర పోరాట యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి చిత్రపటాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 1857 మొదటి స్వాతంత్ర పోరాటానికి పదేళ్ల ముందే బ్రిటీషువారి దుష్టపాలనపై తిరుగుబాటు చేసిన తెలుగువీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని, తెలుగు వారి పోరాట స్ఫూర్తిని బ్రిటీషువారికి చూపించిన ధీశాలి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగివుండాలని, మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ షేక్షావలి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడపిల్లను పుట్టనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్దాం: డిఎంహెచ్ఓ

బాపట్ల మేజర్ న్యూస్ : గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం నేరమని ప్రజలకు అవగాహన కల్పిద్దాం ఆడపిల్లను పుట్టనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్దాం అని పిలుపునిచ్చారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ అధ్యక్షతన కెపాసిటీ బిల్డింగ్ పై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పి సి పి ఎన్ డి టి అమలు సంబంధిత కమిటీ డిస్టిక్ సబ్ డిస్టిక్ సభ్యులు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ మాట్లాడుతూ మానవ జీవన మనుగడలో ఆడపిల్లల ఆవశ్యకత ఎంతైనా ఉందని బ్రూణ హత్యలకు ఏటువంటి పరిస్థితుల్లో పాల్గొనకూడదని ఆడపిల్లలను పుట్టనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్ధం అనే అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలో పిసిపిఎన్డేటి పటిష్టంగా




నిర్వహించేందుకు అందరు సహకరించాలని స్కాన్ సెంటర్లను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేయించుకోవాలని రిజిస్ట్రేషన్ లేకుండా ఎవరైనా స్కాన్ సెంటర్లు నిర్వహించటం చట్ట విరుద్ధమని తెలిపారు.పి సి పి ఎన్ డి టి చట్టంపై అందరికి అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి డిసిహెచ్ఎస్ డాక్టర్ ఏవీ శేష కుమార్, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి , డాక్టర్ డేవిడ్ సాల్మన్, డాక్టర్ రామకృష్ణ హనుమాన్, ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, డిప్యూటీ డెమో బి మరియమ్మ, ప్రభుత్వ ప్రైవేటు స్కాన్ సెంటర్ల ప్రతినిధులు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదిస్తున్న వరికూటి అశోక్‌బాబు

వేమూరు,మేజర్ న్యూస్: వేమూరు నియోజకవర్గం చుండూరు మండల పరిధిలోని వేటపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు సికాపల్లి యజ్రబాబు-కుమారి దంపతులు కుమారుడి వివాహ వేడుకలు శనివారం నిర్వహించారు.ఈ వివాహ వేడుకల్లో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వేటపాలెం గ్రామ మాజీ సర్పంచ్ కంఠమనేని శ్రీనివాసరావు,వైసిపి బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ సిరాజుద్దిన్, భట్టిప్రోలు మండల కన్వీనర్ పడమట



శ్రీనివాసరావు,నాయకులు భాస్కరరెడ్డి, పవన్ రెడ్డి,తదితర వైసిపి నాయకులు అభిమానులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

రేపల్లే, మేజర్‌న్యూస్: యూరియా ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ విజయ బాబు హెచ్చరించారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ ఉత్తర్వుల మేరకు రైతులకు యూరియాను సకాలంలో అందజేయాలన్నారు. యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలించి అధిక ధరలకు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్క డీలరు యూరియా కొనుగోలు చేసిన రైతులకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులు పాటించని



డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని అన్నారు. మండలంలో రైతు నమోదు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందాలంటే ప్రతి ఒక్క రైతు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఆదివారం కూడా సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## జ్ఞాన జ్యోతి శిక్షణ ఎంతో ఉపయోగకరం

రేపల్లే, మేజర్‌న్యూస్: జ్ఞాన జ్యోతి శిక్షణ ద్వారా సృజనాత్మకత భావోద్వేగ అభివృద్ధి చెందుతుందని సి.డి.పి.ఓ.సుచిత్ర సూచించారు. శనివారం జ్ఞానజ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా నాల్గవ రోజున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సి.డి.పి.ఓ మాట్లాడుతూ పిల్లలకి అనుకూలమైన బోధన అభ్యసన సామాగ్రి ని రూపొందించటం స్థానికంగా దొరికే వనరులను ఉపయోగించి కిట్ తయారు చేయటం అభినంద నీయం అన్నారు. బోధన అభ్యసన సామాగ్రి గురుంచి వివరించి వాటిలోని రకాలు ప్రయోజనాలు గురుంచి వివరించారు.కమ్యూనిటీ మొబిలైజేషన్ లో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించే గృహ సందర్శనలు, తల్లి తండ్రుల సమావేశాలు, తల్లుల వర్క్ షాప్ మొదలగువాటిలో వారు అనుసరించవలసిన పద్ధతుల గురుంచి వివరించారు.ప్రాజెక్ట్ పరిధిలో రేపల్లె



మండలం నందు ఎంపీహెచ్స్ 3 వ వార్డ్ నందు 45 మంది అంగన్వాడీ కార్యకర్తలకు, ఎస్ ఎస్ ఎస్ ఎం ఎల్ హెచ్ స్ రేపల్లె నందు 45 మంది కార్యకర్తలకు, ఉల్లిపాలెం జడ్పీహెచ్ స్ నందు రెండు బ్యాచ్ లలో 92 మంది అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి సురేష్,ప్రభాకర్,శివ జ్యోతి అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలులో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటికి విస్తృత ప్రచారం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర టి డి పి కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా అధ్యర్యంలో శనివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లో నాయకులు,కార్యకర్తల తో కలసి విశ్రుత ప్రచారం నిర్యహించారు.స్థానిక రెవెన్యూ కార్యాలయంలో,ఎంపీడీఓ కార్యలయంలో, విద్యుత్,ప్రాధమికఆరోగ్య కేందం,పంచాయతీ కార్యాలయం,విద్యావనరుల కేంద్రం, తదితర కార్యాలయాలలోని అధికారులను,సిబ్బందిని కలిసి రాజేంద్రప్రసాద్ కు మద్దతు ఇవ్వమని,మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆలపాటి ని గెలిపించాలని అభ్యర్థిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా



అభ్యర్థిం చారు.సాయిబాబావెంట మండల వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు,భట్టిప్రోలు సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు డొక్కు శ్రీనివాసరావు,ఏ తాండవ కృష్ణ,కె వెంకయ్య,బషీర్,నర్రా గోపి,బి అర్జునరావు,ఆలేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచించాలి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని కమల హైస్కూల్లో సైన్స్ డే వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంభం సిఎల్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుండాల ముక్తేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరించేలా, తయారు చేసేలా ఆలోచనలు ఉండాలన్నారు. రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయుల సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ సివి రామన్ సైన్స్ డే ను విజయవంతంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ పి పుల్లయ్య, జన విజ్ఞాన వేదిక పట్టణ కార్యదర్శి ఓబినబోయిన రామాంజనే యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు వలస పోకుండా పని కల్పించాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పెద్ద గొల్ల పాలెం పరిధిలోని యారంవారిపాలెం గ్రామంలో పరిధిలో జరుగుతున్న కరువు పనులను ఎంపీడీవో అద్దురి శ్రీనివాసరావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం పొలం పనులు లేకపోవడం వలన ఎంతోమంది కుటుంబంలో ఆర్థిక పరిస్థి తులు నెలకొంటున్నాయని ఇలాంటి వారికి జీవనోపాధిని కల్పించాలని ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అలాంటి వారికి పని కల్పించే బాధ్యత ఉపాధిహామీ పథకం సిబ్బంది పై ఉందని తెలియజేశారు. కరువు పనులు కల్పించి వారు వలస పోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## ఇంటింటా చెత్త సేకరణ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా దోర్నాల గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి రోజు ఇంటి ఇంటికి చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఒక్కరికి తడి చెత్త - పొడి చెత్త, హానికరమైన చెత్త వేరు వేరుగా చెత్త రిక్షాలో వేయాలి. వేసిన చెత్తను క్లాప్ మిత్రాలు( హరిత రాయబారులు) వారితో ఎస్‌డబ్ల్యూపిసి (చెత్తనుండి సంపద తయారీ కేంద్రం)కు తరలించి, తడి చెత్తను వర్మీ కంపోస్ట్‌గా తయారు చేసి పొడి చెత్తను వేరు చేసి ప్రతి గురువారం వర్మీ, పొడి చెత్తను అం దుబాటులో ఉన్న నిమిత్తం సేల్ చేయ బడును అని పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేశారు.

## జ్ఞాన జ్యోతి 4వ రోజున అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అంగన్వాడి కార్యకర్తల జ్ఞాన జ్యోతి నాలుగవ రోజు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్టు మండల విద్యాశాఖ అధికారి బత్తుల నాగేంద్రవదన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల బాగోదేగాలకు గుర్తించడం అభివృద్ధి పరచడం మరియు పిల్లలలో ఆనందం బాగా కోపం భయం లాంటి అనుభూతులను చార్టుల పైన వ్రాసి వివరించడం అయినది అంగన్వాడి సెంటర్‌లో పిల్లల పుట్టిన రోజు వేడుకలు ఎలా చేయాలి మంచి అలవాటులను ఎలా పెంపొందించాలి. మట్టితో బొమ్మలు స్థానికంగా లభించే వణులను ఎలా ఉపయోగించాలి అని వివరించడం జరిగిందన్నారు. శిక్షణా కార్యక్రమంలో ప్రతిభ కనబరుస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు బహుమతులు ప్రదానం చేశారని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, పి.వెంకటేశ్వర్లు, ఎల్.విజయ పాల్గొన్నారు.

## సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఉచిత వైద్య శిబిరం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉలవపాడు సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉలవపాడు ఫాస్టర్స్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో మండలంలోని ఆత్మకూరు ప్రాథమిక పాఠశాల నందు ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం నందు ఉప్పిరెట్ల డాక్టర్ రాజేష్ జనరల్, డయాబెటిక్, ఎమర్జెన్సీ వైద్య నిపుణులు, జోరపల్లి డాక్టర్ సుస్మిత కాన్పులు, గర్భకోశ వ్యాధి నిపుణులు పాల్గొని 100 మందికి పైగా రోగులను పరీక్షించి వారి సమస్యలు తెలుసుకొని సలహాలు సూచనలు ఇచ్చారు. ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు బీపీ,షుగర్, ఈసీజీ పరీక్షలు తోపాటు ప్రెగ్నెన్సి డాప్లర్ స్కాన్స్ ఉచి తంగా నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినం దుకు ఆత్మకూరు గ్రామ ప్రజలకు వైద్యాధికారులు కృత జ్ఞతలు తెలిపారు. ప్రతి నెలలో రెండు సార్లు మండల పరిధిలోని మారుమూల గ్రామాల నందు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ యు.రాజేష్ చెప్పారు.

## సోషల్ మీడియా అధ్యక్షునిగా తనీష్



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వైసిపి వేమురు నియోజకవర్గ సోషల్ మీడియా విభాగం వేమూరు అధ్యక్షునిగా చినపులివర్రు గ్రామానికి చెందిన బాణాల తనీష్ బాబు నియమి తుల య్యారు. వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో తనీష్ ను వేమూరి సోషల్ మీడియా అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా తనీష్ మాట్లాడుతూ తన నియమకానికి కృషి చేసిన మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి,వరికూటి అశోక్ బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం చేసే అరాచకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలిసేలా మన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికలలో వేమూరు నియోజవర్గం నుంచి వరికూటి అశోక్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని తద్వారా జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసేందుకు తన వంతు కషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా తనీష్ ను వైసిపి నాయకులు, అభినందించారు.

# పోలీస్‌కు సహకరించండి.. సేవలు పొందండి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం క్షేత్రంలో ఈనెల 26న జరుగునున్న మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీ పార్వతి త్రిపురాంతకేశ్వర స్వామివారిని శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని దర్శించేందుకు వచ్చే భక్తులు వాహనాలపైరాకపోకలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ట్రాఫిక్ కంట్రోల్ చేసే పోలీస్ సిబ్బందికి సహకరించి పోలీస్ సేవలను వినియోగించుకోవాలని త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అస్సాన్ శనివారం అన్నారు. మండల కేంద్రమైన త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో మండలంలోని అన్ని సామాజిక వర్గాల అన్నదాన సత్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐ అస్సాన్ మాట్లాడుతూ అన్నదాన సత్రాలు నిర్వహించేవారు నిత్యం రాకపోకలకు అవసరమైన సరుకులు తాగునీరు సత్రాలకు రవాణా చేసే వాహనాలకు పోలీస్ పాసులు ఇస్తామని పాసులను సద్వినియోగం చేసుకుని పోలీసులకు సహకరించాలని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అందరూ సహకరించి ఈ మహాశివరాత్రి మహోత్సవాలను విజయవంతంగా జరుపుకునే విధంగా అందరూ సహకరించాలని అందుకు పోలీస్ సహకారం నిరంతరం ఉంటుందని అన్నదాన సత్రాల నిర్వహకులతో ఆయన అన్నారు. కాగా ఈ మహాశివరాత్రి మహోత్సవాల జాగరణకు నియమించే పోలీసు వారికి అన్నదాన సత్రం వారు ఒకరోజు నివసించే దానికి రూములు ఇచ్చి సహకరించాలని సిఐ అన్నారు. హరిదాసుల సత్రం విషయంలో నిర్వాహకుల్లో ఒకరిపై ఒకరు పోటీ పడటం వల్ల ఎలాంటి గొడవలు లేకుండా నిర్వహిస్తే నే ఈ మహోత్సవాలకు అన్నదాన సత్రం జరుపుకునేందుకు పోలీస్ అనుమతి ఉంటుందని మీలో రెండు వర్గాలుగా పోటీ పెడితే మీ సత్రానికి సంబంధించిన కమిటీ సభ్యులు అందరూ వచ్చి బైండోవర్ అయితే అనుమతిస్తామని లేకుంటే అనుమతి ఇవ్వలేమన్నారు. ఈ సమావేశంలో సీఐ అస్సాన్‌తో పాటు స్థానిక ఎస్సై స్థానిక ఎస్సై శివ బసవరాజు పాల్గొన్నారు.

## 19వ విడత నగదు కింద రూ.2వేలు లబ్ధిదారి ఖాతాలోకి జమ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 24వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు పీఎం కిసాన్ కింద రైతులకు 19 నగదు కింద రెండు వేల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలోని జమ చేయు కార్యక్రమం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులమీదుగా ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి డి యుగంధర్ రెడ్డి శనివారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులకు సంబంధించిన సీఎం కిసాన్‌కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం రైతు సోదరులకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి 6000 నగదు జమ చేయడం జరుగుతుందని జూన్ జూలై మాసంలో ఖరీఫ్ పంటలకు సంబంధించి పెట్టుబడులు సాయం కింద 2000 రూపాయలు అలాగే అక్టోబర్ నవంబర్ మాసాలలో రబి పంటలకు పెట్టుబడి సాయం కింద 2000 మరియు జనవరి ఫిబ్రవరి మాసాలలో పంట కోత అవసర నిమిత్తం మరో రెండు వేలు ఈ విధంగా ఏడాదికి మొత్తం మీద మూడు విడతల్లో 6000 లబ్ధిదారులకు జమ చేయబడుతుందన్నారు జరుగుమల్లి మండలంలో నందు 571 మంది రైతులకు ఒకటి పాయింట్ 14 కోట్ల నగదు ఈ నెల 19 విడతలో రైతులు జమకాయనట్టు ఆయన సందర్భంగా తెలిపారు. పిఎం కిసాన్ నగదు బదిలీ కార్యక్రమం అనంతరం ఎవరికైనా లబ్ధిదారులకు నగదు జమ అవ్వకపోతే మీ గ్రామాల రైతు సేవ కేంద్రంలో ఉన్న గ్రామ సహాయకులు సంప్రదించాలని ఆయన సందర్భంగా తెలిపారు.

## గత వైభవపు ఆనవాళ్ళే దేశ చరిత్రకు మదింపురాళ్లు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గత వైభవపు ఆనవాళ్లు దేశ చరిత్రకు మధింపురాళ్లు వాటిని పరిరక్షించుకోక పోతే చరిత్ర కాలగర్భంలో కలిసి పోతుందని విశ్రాంత ఆచార్యులు సూరం నారాయణ రెడ్డి అన్నారు. ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సేవకులు యోగా టీచర్ బియస్ నారాయణ రెడ్డి సహకారంతో గిద్దలూరు మండలంలోని కె.యస్.పల్లె హైస్కూల్లో, పాదలకొండపల్లె హైస్కూల్లో ముళ్లపాడు గంజి వీర భద్రయ్య హైస్కూల్లో విశ్రాంత ఉద్యోగుల భవనము నందు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా విశ్రాంత ఆచార్యులు యస్ నారాయణ రెడ్డి ముందుగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి శేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బావనాసి వెంకట రామాంజనేయులు, కమ్యూనిటీ హెల్త్ అధికారి అభిబ్ ఖాన్, బిజెపి మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాధర్ వలి, మంజురేఖ ప్రధానోపాధ్యాయులు, జనార్ధనరెడ్డి, మహమ్మద్ రఫీ, పంట శివమల్లారెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వసంత జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలోని వసంత వసంత జూనియర్, భ్రమరాంబ డిగ్రీ కళాశాల బట్టు విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ వేడుకలకు గౌరవ అతిథిగా విద్యాశాఖ అధికారి విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్, ఎస్సై వి.మహేష్, మేజర్ పంచాయతీ శివ కోటేశ్వరరావు, తెలుగుదేశం మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ నారా యణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డిగ్రీ కళా శాల కార్వేటినగరం వారు హాజరయ్యారు. బట్టు సుధాకర్ రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విద్యాశాఖ అధి కారి బి.మస్తాన్ నాయక్ మాట్లాడుతూ బట్టు విద్యాసంస్థల కళాశాల విద్యార్థులు చదువులోనే కాకుండా సహ పాఠ్యక్రమాలలో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. ఎస్సై వి.మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకో వాలని, వారి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ప్రోత్సహించారు. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ వేడుక లకు విద్యార్థులు, అధ్యావకులు, అధ్యాపకేతరలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్ర మంలో బట్టు రితిక్ రెడ్డి, లాయర్ కాశయ్య, దేవయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, గాలే నాయక్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### పట్టభద్రులను అభ్యర్థించిన మాజీ కౌన్సిలర్ రమేష్, సాయిబాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశాల మేరకు శనివారం 24 వార్డు లోని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటి ఇంటికి వెళ్లి పట్టభద్రుల తల్లితండ్రులను, పట్టభద్రులను కలసి ఉమ్మడి గుంటూరు కృష్ణ జిల్లా కూటమి ప్రభుత్వ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని అభ్యర్థించారు మాజీ కౌన్సిలర్ కుట్టుబోయిన రమేష్, జనసేన నాయకుడు కామిశెట్టి సాయిబాబు. వారి వెంట బూత్ ఇన్చార్జి అనిల్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చావలి గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు మండలం చావలి లో కూటమి ప్రభుత్వం బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదట(1)ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసినదిగా గ్రాడ్యుయేట్ ఓటర్లను శనివారం డోర్ టు డోర్ తిరిగి అభ్యర్థించడమైనది ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఓమలుపు,వారు విద్యాలయాలు స్థాపించి ఎందరికో విద్యాభ్యాసం చేసినటువంటి ఘనత వారికి ఉన్నది,అలాంటి వ్యక్తిని గెలిపించుకుంటే విద్యావంతులకు ఎంతో ఉపయోగకరం అభివృద్ధిలో తోడ్పాటు అని ప్రతి ఒక్క ఓటర్ ని అభ్యర్థించడమైనదని గ్రామసర్పంచి విష్ణు మొలకల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో లంకోజీ మల్లేశ్వరరావు,జి పార్ధసారధి,పట్టెల దాశరధి, గోపాలం సుబ్బారావు,తోట వెంకటసుబ్బారావు మరియు తెలుగుదేశం, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుపై హర్షం

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: సింగరాయకొండ సర్కిల్ పరిధిలోని సింగరాయకొండ, జరుగుమల్లి, టంగుటూరు మండలాలతోపాటు కొండేపి సర్కిల్ పరిధిలోని కొండేపి, పొన్నలూరు మండలాలను కలిపి ఐదు మండలాలతో సింగరాయకొండలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై మండలంలోని న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. కోర్టు ఏర్పాటుకు సహకరించిన హైకోర్టు న్యాయమూర్తి కే.మన్మథరావుకు, సింగరాయకొండ న్యాయవాదులు సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, బక్కమంతుల వెంకటేశ్వర్లు, కొల్లూరి నరసింహారావు, కొమ్మన మల్లికార్జునరావు, టంగుటూరు న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు.

# మహాశివరాత్రికి భారీ బందోబస్తు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్లో మార్కాపురం డిఎస్పి యు.నాగరాజు, ఎస్ఐ వి.మహేష్ మీడియా సమావేశం నిర్వహించారు. డి.ఎస్.పి యు.నాగరాజు మాట్లాడుతూ దోర్నాలలో మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ముందస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. డీఎస్పీ యు.నాగరాజు పర్యవేక్షణలో నలుగురు సిఐలు, 9 మంది ఎస్సైలు, 200మంది పోలీసులు సిబ్బంది విధుల్లో ఉంటారు. అదనంగా మొబైల్ వాహనాలను సిద్ధం చేస్తున్నామన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీశైలం వెళ్లి భక్తులకు పోలీస్ శాఖ వారి సూచనలు, యాత్రికులకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా 25వ తేదీ నుండి శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానం నందు బ్రహ్మోత్సవాలు జరుగును. ఈ బ్రహ్మోత్సవాలకు కర్ణాటక, మహారాష్ట్ర, కర్నూల్, అనంతపురం, కడప, దూరప్రాంతాల నుండి భక్తులు ఆత్మకూరు, దోర్నాల మీదుగా విజయవాడ, గుంటూరు ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు సూచనలు చేస్తున్నారు. శ్రీశైలం వెళ్ళు భక్తులు ఓపెన్ టాప్ ఆటోలు మినీ లారీలు, ఇతర గూడి గూడ్స్ వాహనాలలో ప్రయాణం చేయరాదు. అలా ప్రయాణించటం ప్రమాదకరం ఇటువంటి వాహనాలను దోర్నాలోని తనిఖీ చేసి అటువంటి వాహనాలను శ్రీశైలం ఘాట్ రోడ్లోకి అనుమతించకుండా నదర్ వాహనాలను దోర్నాల్లోనే నిలువు వేయబడును. శ్రీశైల దేవస్థానం వద్ద ఉన్న రద్దీనిబట్టి భక్తులు శ్రీశైలం వెళ్ళ వాహనాలను దోర్నాల్లోని మల్లికార్జున్ నగర్ నందు ఏర్పాటు చేయబడినది. పార్కింగ్ ప్రదేశంలో నిలిపివేయబడును ఆత్మకూరు, కర్నూలు వైపు వెళ్ళు భారీ వాహనాలు, లారీలను కుంట జంక్షన్ వద్ద నుండి గిద్దలూరు మీదుగా వెళ్లే విధంగా ట్రాఫిక్ డైవర్షన్ చేయబడును. ఘాట్ రోడ్లో ప్రయాణించు డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండవలెను. అటు లేని వాహనాలను తనిఖీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. శ్రీశైలం వెళ్ళు వాహనాల డ్రైవర్లు మద్యం సేవించి వాహనములు నడవరాదు. ఈ విధముగా చేయడం వలన రోడ్లు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అటువంటి వాహనములు తనిఖీ చేసి దోర్నాల్లోనే నిలిపి వేయుదురు. శ్రీశైలం వెళ్ళు వాహనములు దోర్నాల నుండి శ్రీశైలం వరకు గల ఘాట్ రోడ్లో ఎట్టి పరిస్థితుల్లోనువాహనములు మధ్యలో అపరాదు. శ్రీశైలం వెళ్ళు వాహనములు దోర్నాల నుండి శ్రీశైలం వరకు గల ఘాట్ రోడ్లో పోలీస్ శాఖ వారు ఏర్పాటు చేయబడిన హెచ్చరికల ప్రకారం నడుచు కొనవలెను.మా పోలీస్ వారి మొబైల్




వాహనాలు కూడా తిరుగుతూ ఉంటాయి. మహాశివరాత్రి సందర్భంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం కోసం వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ శాఖ వారు ప్రయాణికులకు యాత్రికులకు భక్తులకు అందుబాటులో ఉండి భక్తులకు ఎలాం టి ఇబ్బందులు లేకుండా భక్తులకు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఘాట్లో వాహనాలు ఆగిపోతే తొలగించేందుకు మూడు క్రేన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. భక్తులు పోలీసు శాఖ వారి సలహాలు సూచనలు పాటించి వాహనాలు పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేసి ప్రశాంతంగా దేవుడి దర్శనం చేసుకుని వెళ్లాలని సూచించారు. రోడ్డుకు అడ్డంగా వాహనాలు పెడితే వచ్చిపోయే భక్తులకు ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందని అట్టి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి.మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జడ్పీ హైస్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు వీడ్కోలు పలుకుతూ జరిగిన వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. ఫణి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి



మంచి ర్యాంకు వచ్చే విధంగా కృషి చేయాలని, విద్య భవిష్యత్తులో మంచి విజయాలు అందిస్తుందని, ఉన్నత స్థాయిలో నిలిచేలా చేస్తుందని కనుక పబ్లిక్ పరీక్షలను దీక్షతో అభ్యసించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణస్వామి మాట్లాడుతూ మానవ జీవితానికి విద్యాలయాలు విజ్ఞాన భాండాగారాలని, ఉపాధ్యాయులు పాఠాలలోని విషయాలతోపాటు నవీన జ్ఞానాన్ని కూడా విద్యార్థులకు అందిస్తారనిఅన్నారు. తదుపరి విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను, జానపద మొదలగు డ్యాన్సులు, వివిధ వేషధారణలతో నాటకాల ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలొ బిబిహెచ్ జూనియ ర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసుబ్రమణ్యం, రిటైర్డ్ హెడ్ మాస్టర్ పి దుర్గాప్రసాద్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నారాయణస్వామి, డాక్టర్ శివరామకృష్ణ, మీడియా ప్రతిని ధులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి

డిఎంహెచ్ఓ వెంకటేశ్వరరావు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గ్రామాల్లో అంటూ వ్యాధులు ప్రబలకొండ ఆరోగ్య సిబ్బంది, సర్పంచులు కార్యదర్శులు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మండలంలోని నూజల్లపల్లి ఉమామహేశ్వరం గ్రామాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు శనివారం సందర్శించి పారిశుద్ధ్య పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల షెడ్డు ల వద్ద నీరు బయటకు పోయే విధంగా పశువుల యజమానులు మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని అలా చూసే బాధ్యత గ్రామ కార్యదర్శులదేనని ఆదేశించారు. గ్రామాలలోని మురుగు కాలవలు శుభ్రం చేసి దోమలు ఉద్ధృతి చెందకొండ చూడాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా మలేరియా అధికారి మధుసూదన్ రావు, మలేరియా సబ్ యూనిట్ అధికారి బసవ రెడ్డి జిల్లా మలేరియా ఏరియా ఆఫీస్ అధికారి వెంకటరెడ్డి, డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, సిహెచ్ఓ వి.రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## మారెళ్ల సబ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఈఈ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్ల సబ్ స్టేషన్‌ను దర్శి ట్రాన్స్‌కో ఈఈ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. సబ్ స్టేషన్లోని రికార్డులను పరిశీలించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ లను ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా త్రీ ఫేస్ విద్యుత్‌ను అందించాలని కోరారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో లైన్‌మాన్‌లు ఆంజనేయులు, మల్లిఖార్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై పదిహేనవ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డ్వామా పిడి జోసెఫ్ కుమార్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. ముందుగా జిల్లా విజిలెన్స్ అధికారి ఝాన్సీ రాణి మాట్లాడుతూ మండలంలో మొత్తం 28 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు దగ్గర నుంచి ఇప్పటివరకు 36వేల రూపాయలు రికవరీ జరిగిందని తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న రికవరీ బకాయిలను త్వరగా వారి వద్ద నుండి కట్టించాలని ఆమె తెలియజేశారు. అనంతరం 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు మండలంలోని 19 గ్రామ పంచాయితీలలో చేపట్టిన వివిధ పనులపై సామాజిక తనిఖీ బృందం నివేదికలను చదివి వినిపించారు. మండలంలో మొత్తం 1289 వర్కులు జరగక వీటిలో 35 వర్కులు పంచాయతీరాజ్ శాఖ నుంచి చేశారని తెలిపారు. ఈ పనులకు గాను మొత్తం 26కోట్ల37లక్షల 56వేల922రూపాయలు ఖర్చు చేయగా కూలీలకు 20 కోట్ల 80 లక్షల 91వేల972 రూపాయలు చెల్లించగ 5కోట్ల 56 లక్షల 64వేల 950 రూపాయలు సామగ్రి చెల్లింపులు జరిగినట్లు అధికారులు తెలిపారు. దీనిలో పంచాయతీరాజ్ శాఖ నుంచి మూడు కోట్ల 49 లక్షల 84 వేల తొమ్మిది వందల యాభై



నాలుగు రూపాయలు ఖర్చు చేశారని తెలిపారు. ఈ పనులపై తనిఖీ నిర్వహించగా ఉపాధి హామీ సిబ్బంది పని ప్రదేశంలో కూలీల మస్టర్లపై సంబంధిత అధికారులు రోల్కాల్ చేయకపోవడం, కొలతల్లో తేడాలు, మస్టర్లలో కూలీల సంతకాలు, హాజరు లేకుండా వేతనాల చెల్లింపులు, మస్టర్ల హాజరు గణన లెక్కింపులో తప్పిదాలు, పని ప్రదేశం తేడాలు వంటి తప్పిదాలపై మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం కొన్ని సమస్యలు లేవనెత్తుగా పిడి జోసఫ్ కుమార్ ఇకనుండి ఇలాంటి సమస్యలు లేవనెత్తకుండ జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీవో, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ అంబుడ్స్ మెన్ శరత్, ఏపీడీ నిర్మలా దేవి, ఎంపీడీవో వసంతరావు నాయక్, ఎపీవో శ్రీనివాస రెడ్డి, ఏపీవో మోషే, ఐటిడిఎ ఎపివో ఎలీషారావు, ఈసీ లక్ష్మా నాయక్ ఎస్ఆర్పి సిఆర్ఎన్ మూర్తి సామాజిక తనిఖీ బృందం సభ్యులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు విశిష్ట సంఖ్య నమోదుపై అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కడపరాజుపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమంపై రైతులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు రావాలంటే తప్పనిసరిగా రైతు గుర్తింపు కార్డులు ఉండాలని, కాబట్టి రైతులందరు రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చైతన్య కుమార్, వి.హెచ్.ఏ.సుస్మిత పాల్గొన్నారు.

## పార్కింగ్ ప్రాంతాన్ని డీఎస్పీ పరిశీలన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఈ నెల 25వ తేదీన శ్రీశైలంలో మహాశివరాత్రి బహ్మోత్సవాల సందర్భంగా తరలివచ్చే భక్తులు వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు మండల కేంద్రంలో కేటాయించిన ప్రదేశాలను డీఎస్పీ నాగరాజు, దోర్నాల ఎస్సై వి.మహేష్ శనివారం పరిశీలించారు.స్థానిక మల్లికార్జున నగర్, గణపతి చెక్ పోస్ట్, నూతన హైవే రహదారి ప్రాంతాలను పరిశీలించారు. డీఎస్పీ వెంట ఎస్సై మహేష్ ఉన్నారు.

# గణపవరం ఏపీఆర్ స్కూల్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: జిల్లాలోని ఏపీఆర్ పాఠశాలలో కంటే ఉన్నత విద్య ప్రమాణాలు కలిగిన ఏకైక పాఠశాల గణపురం గురుకుల బాలురపాఠశాలలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ అనుసరించే విధానం సక్రమంగా లేదని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సంబంధిత విద్యాశాఖ అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులతోటి పేరెంట్స్ కమిటీ సభ్యుల సమక్షంలో ప్రిన్సిపాల్‌పై వస్తున్న ఆరోపణల విషయాన్ని బహిరంగ విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పాఠశాల విద్యా పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు తలపాటి శ్రీనివాసరావు ఒక లిఖిత పూర్వకప్రకటనలో ఆరోపించారు. పాఠశాలలో విద్యార్థులకు తగువిధంగా విద్యా ప్రమాణాలు లేవని పాఠశాలలో జరిగే ఏ కార్యక్రమానికైనా విద్య కమిటీ అధ్యక్షులతో కమిటీ సభ్యులతో తెలియజేసి పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల కు మెరుగైన విద్యాబోధన మంచి ఆహారం అందించే విషయంలో సహకరించాలని ప్రతి పాఠశాల ప్రిన్సిపాల్ కోరుతారు కానీ ఈ పాఠశాల ప్రిన్సిపాల్ పాఠశాల జరిగే ఏ కార్యక్రమానికి కూడా విద్య కమిటీ తెలియజేయకుండా నిర్వహిస్తున్నారని ఈ పాఠశాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు తమకు తెలియజేయడం లేదని శ్రీనివాసరావు ఆ లికిత పూర్వక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాల పనితీరుపై పర్యవేక్షించాల్సిన అధికారి కూడా ప్రిన్సిపాల్ గణపవరం పాఠశాలలో నివాసము ఉండకపోయినా ఇక్కడ జరుగుతున్న విషయాలు గురించి విచారణ జరపకుండా ప్రిన్సిపాల్ కు సపోర్ట్ చేస్తున్నాడని శ్రీనివాసరావు ఆరోపించారు. కాగా ప్రిన్సిపాల్ మార్కాపు రంలో నివాస ఉండి నిత్యం రాకపోకలు సాగిస్తుంటాడని ఇక్కడ పాఠశాలలో విద్యార్థులకు ఎదురవుతున్న సమస్య లను పరిష్కరించే దిశలో ప్రిన్సిపాల్ లేకపోవడం చాలా విచారంగా ఉందని ఏం మాట్లాడినా తనను ఎవరూ ఏమీ చేయలేరని విద్యార్థులను కూడా భయపెడుతుంటా డని శ్రీనివాసరావు అన్నారు. ఈ విషయంలో పాఠశాలలో జరిగే అనే అవకతవకల్లో అక్రమాల్లో సత్వరమేజిల్లా కలెక్టర్ ఒక సారి పాఠశాలను సందర్శించి ఇక్కడ జరుగుతున్న విషయా లపై సమగ్ర బహిరంగవిచారణ జరిపి అక్రమాల కుపాల్పడిన వారిపై చర్యలు తీసుకుని పాఠశాలకు ఉన్న పూర్వ ప్రతిష్టను కాపాడి విద్యార్థులకు మెరుగైన విద్యా భోజనం సకల సౌకర్యాలు కల్పించాలని శ్రీనివాసరావు కోరారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట గ్రామపంచాయతీ పరిధిలో శనివారం మండల ఎంపీడీవో ఎం.రాజేష్ బాబు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ చెత్త సేకరణ కార్యక్రమాన్ని పారిశుద్ధ్య కార్మికుల సహకారంతో నిర్వహించారు. ఏ.శ్రీనివాసరావు ఈవో, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.



## అన్నాను సన్మానించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ సెక్రటరీ సానికొమ్ము



పొదిలి ,మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబును శనివారం వైసిపి రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ సెక్రటరీగా నియమితులైన సానికొమ్ము శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో రాష్ట్ర అధినాయకత్వానికి పంచాయతీ రాజ్‌వింగ్ సెక్రటరీగా పదవి నియామ కానికి సిఫారసు చేసినందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అన్న రాంబాబుకు శాలువా కప్పి బొకే అందించి సన్మానిం చారు. ఈ సందర్భంగా సానికొమ్ము శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో రాంబాబు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జి శ్రీనివాసులు, ముల్లా జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి డయాలసిస్‌కు 2 ఫ్రెజనీస్ మిషన్లు

### కొత్త మిషన్లతో అదనంగా మరో 10 మందికి డయాలసిస్



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో అత్యాధునిక వైద్యం అందించేందుకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఇందులో భాగంగా, శనివారం డయాలసిస్ సెంటర్‌కు రెండు కొత్త ఫ్రెజనీస్ మిషన్లు అందుబాటులోకి వచ్చాయని డయాలసిస్ సెంటర్ మేనేజర్ విజయ్ తెలిపారు .ఈ ఫ్రెజనీస్ మిషన్ల సహాయంతో ప్రస్తుతం అందిస్తున్న డయాలసిస్ సేవలను మరింత విస్తరించేందుకు అవకాశం లభించిందన్నారు .రోజూ డయాలసిస్ చేయిం చుకునే రోగుల సంఖ్యలో అదనంగా మరో 10 మందికి ఈ సదుపాయం అందనుందని తెలిపారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఆయన చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ నూతన డయాలసిస్ మిషన్లతో మరింత మంది రోగులకు ప్రయోజనం కలగనున్నదని పేర్కొన్నారు.

## పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

### జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్వచ్ఛత అనేది ప్రజల జీవన విధానంలో ఓ భాగం కావాలని, శుభ్రత అనేది ప్రజల ఆలోచనకు ప్రతిరూపం కావాలన్నారు, స్వచ్ఛతను కాపాడటం మనందరి బాధ్యత కావాలని జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకట నాయుడు పేర్కొన్నారు. ప్రతి మూడవ శనివారం జరిగే కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమం మండలంలోని ఆర్ ఎల్ పురం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకట నాయుడు హాజరైనారు. గ్రామపంచాయతీలో డోర్ టు డోర్ నందు పొడి చెత్త తడి చెత్త సేకరణ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కార్యక్ర మం జరిపినారు. పంచాయతీలో పరిసరాలు పరిశుభ్రంగా స్వచ్ఛంగా ఉంచుకుంటేనే ముఖ్యమంత్రి ఆశయం అయిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" సాధ్య పడుతుందని శ్రీయుత డీపీఓ గొట్టిపాటి వెంకట నాయుడు తెలియజేశారు. మండలం లోని కేవీ పాలెం మరియు పి.నాయుడు పాలెం గ్రామాల్లో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను కూడా డీపీఓ గొట్టిపాటి వెంకట నాయుడు పరిశీలించారు. వీరి వెంట ఈ ఓ ఆర్ డి అజిత మరియు పంచాయితీ కార్యదర్శులు, సంబంధిత సర్పంచ్ లు , గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బి.వి.సుబ్బయ్య హైస్కూల్లో క్రీడా దినోత్సవ వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్టలో గల బి.వి.సుబ్బయ్య హైస్కూల్లో శనివారం రాత్రి ఘనంగా మాస్టర్ సుబ్బయ్య 103వ జయంతిలో భాగంగా క్రీడా దినోత్సవం, పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విశ్వేశ్వరయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ ట్రెజరర్ బొడ్డు రవి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. విద్యార్థులకు తొలిమెట్టు పదవ తరగతిని అత్యంత ముఖ్యమైన అంశంగా భావించి కష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమానికి సుబ్బయ్య హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వై.వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. సుబ్బయ్య హైస్కూల్ పూర్వ ఉపాధ్యాయులు, రిటైర్డ్ జూనియర్ కళాశాల అధ్యాపకులు తిప్పారెడ్డి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి జ్ఞానాన్ని పెంపు దించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు తరగతి గది కర్మాగారం యని, ప్రసూత గది యని, న్యాయస్థానమని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు వ్యక్తి శ్రేయస్సు అని మాస్టర్ సుబ్బయ్య లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సంధి రెడ్డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు సెల్ ఫోన్‌కు బానిస కాకుండా పుస్తక పఠ నాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి ప్రీ పబ్లిక్ పరీక్షలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానాలు సాధించిన విద్యార్థులకు విశ్వేశ్వరయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ ట్రెజరర్ డాక్టర్ బొడ్డు రవి ప్రసాద్, రిటైర్డ్ లెక్చరర్ టి. వెంకటేశ్వర రెడ్డి, పాఠశాల ముఖ్య సలహాదారు సంది రెడ్డి వెంకటేశ్వరరావు, పాఠశాల హెచ్.ఎం. వై.వేణుగోపాల్ రెడ్డి తదితరులు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు చే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నవి. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రావెల్ బస్సులో ప్రయాణికుడి మృతి

### గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారణ



చీరాల, మేజర్‌న్యూస్: ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో గుండెపోటుతో ప్రయాణికుడు మృతిచెందిన ఘటన బాపట్ల జిల్లా చీరాలలో శనివారం ఉదయం జరిగింది. అందిన వివరాల మేరకు కారంచేడు గ్రామానికి చెందిన జాగర్లమూడి శివరాంప్రసాద్ (50) హైదరాబాద్‌లోని బంధువులు ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణంలో స్వగ్రామమైన కారంచేడుకు వచ్చే హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్ నుండి బస్సులో బయల్దేరాడు. అయితే బస్సు కారంచేడుకు తెల్లవారుజామున చేరుకున్నపటికి ఆయన దిగకపోవడంతో చీరాలలో బస్ కండక్టర్ గమనించి ప్రయాణికుడు శివరాంప్రసాద్ లేపే ప్రయత్నం చేశారు. ఎంతసేపటికి లెగవకపోవడంతో ప్రయాణికుడు శివరాంప్రసాద్ మృతి చెందినట్లు నిర్ధారించుకుని చీరాల వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో ట్రావెల్ బస్సులు సరాసరి చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. కాగా నిద్రలోనే గుండెపోటు రావడంతో ప్రయాణికుడు శివరాంప్రసాద్ మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. గతంలో హార్ట్‌లో స్టాంట్స్ వేసినట్లుగా కుటుంబసభ్యులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఛార్టర్డ్ అకౌంటెంట్ ఉప అధ్యక్షులు ప్రసన్నకుమార్‌కు సాదర స్వాగతం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అఖిల భారత ఛార్టర్డ్ అకౌంటెంట్స్ సంఘ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికై తొలి సారిగా శనివారం ఒంగోలు వచ్చిన డి. ప్రసన్న కుమార్‌కు ఒంగోలు ఛార్టర్డ్ అకౌంటెంట్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో సి.ఎ. శ్రీధరు సిసిఎం హైదరాబాద్, సి.ఎ. ముప్పాళ్ల సుబ్బారావు, సెక్రటరీ ఎస్ఐఆర్‌సి ఆఫ్ చెన్నై, యర్ర తిరుపతయ్య ఆర్‌సిఎంలు విచ్చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.ఎ. డి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ దేశం మొత్తం నుంచి సభ్యులు నన్ను ఎన్నుకున్నందున సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఛార్టర్డ్ అకౌంటెంట్ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ నుండి ఎన్నుకొని ఢిల్లీ వరకు నన్ను తీసుకొని పోయినందున ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశం అనంతరం ముఖ్య అతిథి సి.ఎ. డి. ప్రసన్న కుమార్‌ని సభ్యులు అందరు గజమాలతో సత్కరించి కిరీటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముందు సి.ఎ. కె. రాజేంద్ర ప్రసాద్, కొత్తగా ప్రవేశ పెట్టబోతున్న ఇన్కమ్ టాక్స్ ఆక్ట్, 2025 గురించి సభ్యులందరికి వివరించి వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమం మొత్తాన్ని ఒంగోలు సి.ఎ. సభ్యులైన మండవ విజయ్ కుమార్, కూరపాటి సుబ్బారావు, ఆర్ ఎల్ ఎన్ రామ్ ప్రసాద్, బైసాని జగన్ మోహన్ రావు, మాదాల సత్యనారాయణ, రంగనాయకులు, శ్రీమన్నారాయణ మూర్తి, బాల, జిల్లావ్యాప్తంగా సభ్యులు వచ్చారు.




## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని బాధాపురం గ్రామానికి చెందిన నూనె దేవదాస్(53) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు యర్రబాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మోడీ ఆంజనేయులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందించారు రాబోవు రోజుల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్ సుభాని, షేక్ తోహిద్, సద్దాం మస్తాన్, బాలరాజు, బాలయ్య, సుబ్బారావు, నారాయణ, జాన్ బాబు, యేసు, దేవదానం, భాస్కర్, నాసరయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చక్కా చెన్నకేశవులు సేవలు ప్రశంసనీయం



కనిగిరి, మేజర్‌న్యూస్: 33ఏళ్ళ పాటు సివిక్స్ అధ్యాపకునిగా సేవలందించి తన మంచితనంతో అందరినీ మెప్పించిన కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల పౌరశాస్త్ర అధ్యాపకులు చక్కా చెన్నకేశవరావు అని పలువురు కొనియాడారు. ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో శనివారం కళాశాలలో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. కనిగిరి, పొన్నలూరు జెజెసిల్లో విశిష్ట సేవలు అందించి విద్యార్థుల శ్రేయస్సుకు పాటుపడ్డారని అభినందించారు. ఆయనను బంధు మిత్రులు, వివిధ కళాశాలల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.రమణారెడ్డి, పొన్నలూరు, పి.సి.పల్లి జెజేసి ప్రిన్సిపాల్లు జి.రాజేంద్ర బాబు, విజయ శంకర్, కదిరి నాగేశ్వరరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్, పి.వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ప్రిన్సిపల్ డిగ్రీ కళాశాల, కళాశాల దాత తంగుటూరి గోవిందరావు, కళాశాల అధ్యాపకులు కాసిం పీరా, బి.రవీంద్ర, పి.వెంకటరమణ, వి రామరాజు, ఎస్కే కోటి సాహెబ్, వై.నాగమణి, ఏ.హనుమంతరావు, ఏ.వెంకటరాజు, కోటేశ్వరరావు, నాగ శిరీష, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేల బావిలో పడి యువకుడి మృతి



దర్శి, మేజర్‌న్యూస్: నేల బావిలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. లంకోజనాపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు చిక్కుడు కాయలు కోస్తు అదుపు తప్పి పాడు బడిన నేల బావిలో పడి మృతి చెందాడు.స్థానికులు బావి లోకి దిగి మృత దేహాని బయటకు తీశారు. దీని తో ఆకుటుంబంలో విషాదంచోటు చేసుకుంది.